Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 324 పేజీలు 8 వెల : 5 ఆదివారం 27 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# ఆ 15 రోడ్లకు మహర్దశ..రూ.1,096 కోట్లతో విస్తరణ..

**ఆంధ్రప్రదేశ్:** మౌలిక వసతుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్న ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పోర్టులను అనుసంధానించే రోడ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పోర్టులను సమీపంలోని జాతీయ రహదారులతో అనుసంధానించే రాష్ట్ర రహదారులను విస్తరించాలని ప్రభుత్వం భావించినట్లు సమాచారం. ఈ మేరకు ఆరు పోర్టులను నేషనల్ హైవేలతో అనుసంధానించే 15 రహదారులను ఏపీ రోడ్లు భవనాల శాఖ ఎంపిక చేసినట్లు తెలిసింది. సుమారుగా 1100 కోట్లతో అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం.

రాష్ట్రంలో మౌలిక వసతుల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. రోడ్లు, జాతీయ రహదారుల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వం ఉద్దేశం. అందులో భాగంగా పోర్టుల సమీపంలోని రోడ్లను అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ఆరు పోర్టులకు సమీపంలో జాతీయ రహదారులు ఉన్నాయి. అయితే ఈ జాతీయ రహదారులతో రాష్ట్ర రహదారులను అనుసంధానించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ రోడ్లను విస్తరించి, అభివృద్ధి చేయటంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది.

జాతీయ రహదారుల నుంచి పోర్టులను చేరేందుకు ఈ రాష్ట్ర రహదారులను నిర్మించారు. అయితే ఏపీ ప్రభుత్వం ఈ రాష్ట్ర రహదారులను విస్తరించేందుకు ఏపీ రోడ్లు, భవనాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. నిజాంపట్నం, రామాయపట్నం, కళింగపట్నం, భావనపాడు, గంగవరం, రవ్వ పోర్టులకు అనుసంధానం చేసే 15 రాష్ట్ర రహదారులను అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేసింది. వీటిలో కొన్ని3.75 మీటర్లు, మరికొన్ని 5.5 మీటర్లు, ఇంకొన్ని 7 మీటర్ల వెడల్పుతో ఉన్నాయి. అయితే అన్ని 10 మీటర్ల వెడల్పుతో విస్తరించాలని ఏపీ రోడ్లు, భవనాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. అయితే ఇందుకు రూ.1,096.18 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. 15 రాష్ట్ర రహదారుల జాబితా



ఆర్అండ్‌బీ అధికారులు ఎంపిక చేసిన రహదారుల జాబితాలో ఎక్కువ శ్రీకాకుళం జిల్లాలోనే ఉన్నాయి. భావనపాడు, కళింగపట్నం పోర్టులను కోల్‌కతా - చెన్నై జాతీయ రహదారికి విస్తరించే ఆరు రోడ్లను విస్తరించనున్నారు. కళింగపట్నం - శ్రీకాకుళం - పార్వతీపురం రోడ్డు, గార- చింతాడ రోడ్డు, కోటబొమ్మాళి- సంతబొమ్మాళి రోడ్డు, కళింగపట్నం- పర్లాకిమిడి రహదారి, డోల- పోలాకి- నౌపడ మార్గం , నౌపడ- వెంకటాపురం రహదారి ఉన్నాయి. అలాగే గంగవరం పోర్టును కోల్‌కతా- చెన్నై జాతీయ రహదారితో అనుసంధానం చేసే.. ఎలమంచిలి- గాజువాక రహదారి, అనకాపల్లి- పూడిమడక రోడ్డుతో పాటుగా పరవాడ- అసకపల్లి రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.

అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రవ్వ పోర్టును కత్తిపూడి- ఒంగోలు జాతీయ రహదారికి అనుసంధానం చేసే.. అమలాపురం-చల్లపల్లి రోడ్డు, అనంతవరం- ఒల్లంకూరు రహదారి, కాట్రేనికోన-చల్లపల్లి రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. ఇక నిజాంపట్నం పోర్టుకు వెళ్లే రేపల్లె- నిజాంపట్నం రోడ్డు, గుంటూరు-చీరాల రోడ్డు, మాచవరం- అల్లూరి-నిజాంపట్నం రోడ్లను కూడా విస్తరించను న్నారు. రామాయపట్నం పోర్టును అనుసంధానించే కందుకూరు- గుడ్లూరు -తెట్టు రోడ్డును 10 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయాలని ఏపీ ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.



## రోడ్డుపైనే వాదనలు.. అసలేంటీ పంచాయితీ?


**విశాఖ:** విశాఖలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేల మధ్య విభేదాలు పొడసూపాయి. ఫిలిం నగర్ లీజు వ్యవహారంపై విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటం ఇందుకు కారణమైంది. అయితే వైజాగ్ ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ తన భీమిలి నియోజకవర్గం పరిధిలోని అంశమని.. తనకు తెలియకుండా ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్తారంటూ గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. దీనిపై బహిరంగంగా విష్ణుకుమార్ రాజుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తన నియోజకవర్గం అంశంలో జోక్యం చేసుకుంటే సహించేది లేదని ఘాటుగా అన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

విశాఖపట్నంలో ఎన్డీఏ కూటమి నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయి. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మధ్య ఓ విషయంలో.. నడిరోడ్డుపైనే వాదనలు నడిచాయి. ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తన నియోజకవర్గంలో తనకు తెలియకుండానే జోక్యం చేసుకుంటున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆగ్రహంతో ఉన్నట్లు తెలిసింది. తన నియోజకవర్గ పరిధిలోని అంశంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు జోక్యం చేసుకుంటున్నారని ఆయన మండిపడినట్లు సమాచారం. భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఫిలిం నగర్ క్లబ్ లీజు వ్యవహారమే ఈ వాదనలకు కారణమైంది.

తన నియోజకవర్గం పరిధిలోని ఫిలిం నగర్ లీజు వ్యవహారాన్ని తనకు తెలియకుండా కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్తారని విష్ణుకుమార్ రాజును గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఇష్టానుసారం వ్యవహరించేది లేదని విష్ణుకుమార్ రాజుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఫిలిం నగర్ లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే సమయంలో మీరు అందుబాటులో లేరంటూ గంటా శ్రీనివాసరావుకు విష్ణుకుమార్ రాజు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. రోడ్డుపై కారు వద్ద ఈ వ్యవహారం నడిచింది. అయితే ఈ వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు వ్యవహారం ఇప్పుడు కూటమి నేతల్లో హాట్ టాపిక్‌గా మారింది.

మరోవైపు ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్‌ను ఇటీవల గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు కలిసి సందర్శించారు. ఏపీలో సినిమా ఇండస్ట్రీ అభివృద్ధి కోసం 2015లో విశాఖలో ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

# రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యం



(శ్రీకాకుళం): రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెంలో 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించాక ప్రజావేదిక సభ నిర్వహించారు. 'మార్గదర్శి- బంగారు కుటుంబం, పీ4- జీరో పావర్టీ' కార్యక్రమ చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'ఆర్థికంగా ఎదిగినవారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి, వారు అన్నివిధాలా అభివృద్ధి చెందేలా చొరవ తీసుకోవాలి. పేదలకు ప్రభుత్వ పథకాలతో పాటు మార్గదర్శుల ద్వారా చేయూతనందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించాం' అని సీఎం అన్నారు. మార్గదర్శులను శాలువలతో సన్మానించారు.

పేదల బతుకులకు భరోసా

బంగారు కుటుంబానికి ఎంపికైన అలుపు లచ్చమ్మ మాట్లాడారు. 'నా

**రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెంలో 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించాక ప్రజావేదిక సభ నిర్వహించారు.**

భర్త ఉపాధి కోసం గుజరాత్ వెళ్లారు. నేను ఇంటి వద్దే పిల్లల్ని చూసుకుంటాను' అని చెప్పారు. మరో లబ్ధిదారు సూరాడ అప్పన్న మాట్లాడారు. 'నాకు అమ్మానాన్నలు లేరు. అక్క, పిల్లలు కూడా మా వద్దే ఉంటున్నారు. నా భార్య బీఎస్సీ కంప్యూటర్స్ చదివింది. నేనూ తమ్ముడు వేటకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. 8 మందిమి ఒకే ఇంట్లో ఉంటున్నాం. మా అక్కకు పింఛను ఇప్పించండి' అని కోరారు. సీఎం స్పందిస్తూ, అప్పన్న సోదరికి పింఛను అందిస్తామని, ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

25 కుటుంబాల దత్తతకు హామీ:

బుడుమూరు శ్రీరామ్మూర్తి, మార్గదర్శి

నేను ఉపాధ్యాయుడిగా రిటైర్ అయ్యాను. తర్వాత డిగ్రీ, పీజీ, డిప్లొమా, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులతో కళాశాల నెలకొల్పాను. సీఎం ఆలోచనలకు అనుగుణంగా 25 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. అప్పన్న భార్యకు మా వ్యవసాయ కళాశాలలోనే కంప్యూటర్ ఆపరేటర్‌గా అవకాశమిస్తాం. వారి పిల్లలను మా కళాశాలలో ఉచితంగా చదివిస్తాం.

మత్స్యకారుల పిల్లలను చదివిస్తాం:

పి.రాజేష్‌బాబు, మార్గదర్శి

నేను సామాన్య రైతు కుటుంబం నుంచి ఎదిగాను. 1995-2004 మధ్య సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు ఐటీపై దృష్టి పెట్టారు. ఆ తోడ్పాటుతో మేం విదేశాల్లో కంపెనీ పెట్టాం. 2018లో పైడి భీమవరం వద్ద హెల్త్ కేర్ ఇండస్ట్రీ స్థాపించాం. మా పరిశ్రమ తరఫున లచ్చమ్మ కుటుంబానికి సాయం అందిస్తాం. మరో 20 కుటుంబాలను దత్తత తీసుకుంటాం.

## శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ

డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్



2లో..



2లో..

## పాక్ ప్రధాని మాటలకు విలువ లేదు

**తొలుత పలహాగాం ఘటనను పట్టించుకోలేదు**

**కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శలు**

# నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక



హైదరాబాద్:వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు-చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో ఎండలకు తోడు వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉండబోతున్నాయి. అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు, రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షంతోపాటు ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది వాతావరణ శాఖ. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది . పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడు, ఖమ్మం జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు- పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్
జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.ఈ జిల్లాల్లో గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక హైదరాబాద్ , దాని చుట్టు-పక్క న ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు అధికంగా ఎండలు ఉండే ఛాన్స్ ఉందని తెలిపింది. ముఖ్యంగా సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగాం, వరంగల్ జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. సాయంత్రం వేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో 40నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అంచనా వేసింది.

# కొల్లేరు కాంటూరు కుదించండి

ఏలూరు: కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి.. ఉపాధి, అభివృద్ధి పనులు చేపట్టి ప్రభుత్వం అక్కడి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. కొల్లేరు గ్రామాల్లో శనివారం సిపిఎం బృందం పర్యటించింది. మాధవపురం పక్షుల కేంద్రం, పెదఎడ్లగాడి వద్ద కొల్లేరు ప్రాంతాన్ని పరిశీలించింది. గుడివాకలంక, కొవ్వాడలంక గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ఘంటసాల నాగరాజు, జయమంగళ తిరుపతి వెంకన్న అధ్యక్షతన జరిగిన సభల్లో అక్కడి గ్రామస్తులు తాతపూడి చందు, దొరబాబు, కొల్లేరు నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, ఘంటసాల మహాలక్ష్మిరాజు, ఇతర పెద్దలు మాట్లాడారు. 2006 నుంచి వారు పడుతున్న కష్టనష్టాలను చెబుతూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఉపాధి లేక ఇక్కడి ప్రజలు వలసపోతున్నారని, అభివృద్ధి పనులు పూర్తిగా నిలిపివేశారని తెలిపారు. ఐదో కాంటూరులో లేని గ్రామాలను సైతం ధ్వంసం చేశారని, జిరాయితీ భూములను సైతం ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొవ్వాడ లంక, తదితర గ్రామాల ప్రజలకు సెంటు-భూమి కూడా లేకుండా పోయిందన్నారు. ఆది నుంచి కొల్లేరు గ్రామాల ప్రజలకు సిపిఎం అండగా ఉందని, గతంలో నిర్వహించిన ఉద్యమాలను గుర్తు చేశారు. తమ సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఆయా సభల్లోనూ, పెద ఎడ్లగాడి వంతెనపై మీడియాతోనూ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తమ భవిష్యత్తు ఏమిటనే భయం కొల్లేరు ప్రజల్లో కనిపిస్తోందన్నారు. మూడు, ఐదు కాంటూరుల మధ్య మూడు లక్షల మంది ప్రజలు నలిగిపోతున్నారని తెలిపారు. పర్యావరణానికి ఎవరూ వ్యతిరేకం కాదని, ఇక్కడి పక్షులు, ప్రజలు ఎప్పటి నుంచో కలిసిపోయారని అన్నారు. జబ్బు ఒక-టైతే మందు మరొకటి వేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. అప్పట్లో జలగం వెంగళరావు ప్రభుత్వం 118 జిఒ ద్వారా సొసైటీ-లు ఏర్పాటు- చేసి చేపల చెరువులను ప్రోత్సహించిందన్నారు. వాటిని ఇప్పుడు సుప్రీంకోర్టు ఉత్తర్వుల పేరుతో కొట్టేస్తున్నారని చెప్పారు. కొల్లేరులో విధ్వంసం ఆపాలంటూ ఢిల్లీలో 15 ఏళ్ల క్రితమే సిపిఎం పోరాటం జరిపిందని గుర్తుచేశారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి గ్రామాలను కాపాడి, అభివృద్ధిని చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు. కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసి వాస్తవ పరిస్థితులను కోర్టుకు వివరించాలని శ్రీనివాసరావు కోరారు. రెగ్యులేటర్ల నిర్మాణం చేపడితే వరదలను నివారించవచ్చునన్నారు. వన్య ప్రాణులను కాపాడాలని కోరారు. మూడో కాంటూరుకు కుదించినా టూరిజం అభివృద్ధికి బోలెడన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ముందుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు- చేసి ఇక్కడి ప్రజలకు అభయం ఇచ్చి కలిసికట్టు-గా ముందుకు సాగేలా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ.. పర్యావరణం ఉండాలంటే ముందు ప్రజలు ఉండాలన్నారు. 2006 ఆపరేషన్ కొల్లేరు సమయంలో జరిగిన పోరాటంలో సిపిఎం నాయకులను అప్పటి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా జైల్లో సైతం పెట్టిందన్నారు. 120 జిఒ కొల్లేరుకు ఉరితాడు వంటిదని అప్పుడే చెప్పామని, ఇప్పుడు అదే రుజువైందని అన్నారు. కొల్లేరు కాలుష్యానికి ఇక్కడి ప్రజలు కారణం కాదని, పరిశ్రమలు కారణమని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ... కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని, సమస్య పరిష్కారమయ్యే వరకూ కొల్లేరు ప్రజలవైపే నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పాక్ ప్రధాని మాటలకు విలువ లేదు

శ్రీనగర్: హల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ పాశవిక ఘటనను తొలుత పాకిస్థాన్ తోసిపుచ్చిందని, భారత్‌పైనే నిందలు వేసిన విషయాన్ని గుర్తుచేస్తూ విమర్శలు గుప్పించారు. పహల్గాంలో జరిగిన ఘటనను కనీసం వాళ్లు గుర్తించలేదు. ఆ ఘటన వెనక భారత్ ఉందని మొదట ఆరోపించారు. మనపై ఆరోపణలు చేయడంలో ముందుండే వాళ్లకు ఇప్పుడేమీ చెప్పలేం. వారి ప్రకటనలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాలను కోవడం లేదు. దురదృష్టకరమైన ఆ ఘటన జరిగి ఉండాల్సింది కాదని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలోని మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని షెహబాజ్ షరీఫ్.. తాజా ఉద్రిక్తతలపై స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ పేర్కొనడంపై జమ్మూ కశ్మీర్ సీఎం విమర్శలు

# శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ- అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ



సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు. ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తెలంగాణతో పాటు- హైదరాబాద్ లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్, రోహింగ్యాలను వెళ్లగొట్టకపోతే భాగ్య నగరం మండుతుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. హైదరాబాద్ లో 70 వేల మంది రోహింగ్యాలు ఉన్నారని అంటున్నారు.. ఇంతకీ ఏం జరుగుతున్నాదని ప్రశ్నించారు. గతంలో డీజీపీ ఆఫీసు మీద బురఖాలో వచ్చి దాడి చేసిన ఘటనను మర్చిపోవద్దని గుర్తు చేశారు. అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది అని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# ప్రపంచ సంక్షోభాల పరిష్కారానికి ఏకమవుదాం

హైదరాబాద్: విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు.
హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు




లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి
రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

హైదరాబాద్: సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు-పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు-దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు
వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం



హైదరాబాద్,: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని
తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

# ప్రైవేట్‌కు స్వాగతం.. ప్రభుత్వ సంస్థలకు వీడ్కోలు



ఎవరి స్థలంలో వాళ్లు ఇల్లు కట్టుకోవడం సహజం. అదే మన స్థలం మరెవరికో ఇచ్చి, మనం వెళ్లి పక్కవాళ్ల స్థలంలో ఇల్లు కట్టుకుంటే ఎలా ఉంటుంది? విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇలాగే ఉంది.

ఎవరి స్థలంలో వాళ్లు ఇల్లు కట్టుకోవడం సహజం. అదే మన స్థలం మరెవరికో ఇచ్చి, మనం వెళ్లి పక్కవాళ్ల స్థలంలో ఇల్లు కట్టుకుంటే ఎలా ఉంటుంది? విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇలాగే ఉంది. మన రాష్ట్రంలో కొత్త విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాన్ని ప్రైవేట్‌కు కట్టబెడుతున్నది. మరోవైపు ప్రభుత్వరంగ సంస్థలైన జెన్‌కో, సింగరేణి ద్వారా ఇతర రాష్ట్రాల్లో ప్లాంట్లు ఏర్పాటుచేసేందుకు ప్రయత్నిస్తున్నది. మన దగ్గర ప్రైవేట్ ప్లాంట్లకు గేట్లు తెరిచి, మన విద్యుత్తు సంస్థల చేత రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యుత్తు ప్లాంట్లను నిర్మిస్తున్నది. ప్రభుత్వ తీరును విద్యుత్తురంగ నిపుణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇదేం పద్ధతి అంటూ ప్రశ్నిస్తున్నారు.

**జెన్‌కో, సింగరేణితో ఇతర రాష్ట్రాల్లో పనులు**

విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణం, నిర్వహణ విషయంలో జెన్‌కో, సింగరేణి సంస్థలు ఆరితేరాయి. జెన్‌కో థర్మల్, హైడల్ విద్యుత్తు ప్లాంట్లు నిర్మించగా.. సింగరేణి థర్మల్, సోలార్ ప్లాంట్లను నిర్మించడంతోపాటు రామగుండంలో కొత్తగా పంప్‌స్టోరేజీ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. ఈ రెండు సంస్థలను కాదని ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ల నిర్మాణాన్ని ప్రైవేట్‌కు కట్టబెడుతున్నది. ఆ రెండు సంస్థల చేత రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో కొత్త ప్లాంట్లు పెట్టిస్తున్నది. ప్రభుత్వ సంస్థలతో సొంత రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టించడం ఎందుకో.. దీని వెనుకున్న మతలబేమిటోనని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**ఇతర రాష్ట్రాల్లో మనంపెట్టేవి..**

టీజీ జెన్‌కో హిమాచల్‌ప్రదేశ్‌లో బిల్డ్ ఆపరేషన్ అండ్ ట్రాన్స్‌పర్ (బీవోటీ) పద్ధతి లో జలవిద్యుత్తు కేంద్రం (హైడల్) నిర్మాణనికి సంప్రదింపులు జరుపుతున్నది.

సింగరేణి సంస్థ రాజస్థాన్‌లో 3,100 మెగావాట్ల విద్యుత్తు పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ఎంవోయూలు కుదుర్చుకుంది. 1600 మెగావాట్ల థర్మల్, 1,500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను నెలకొల్పనుంది.

సింగరేణి సంస్థ ఒడిశాలోని నైనీలో 1, 600 మెగావాట్ల సామర్థ్యం గల థర్మల్ విద్యుత్తు ప్లాంట్‌ను నెలకొల్పనుంది.

**మన రాష్ట్రంలోకి ప్రైవేట్ పెట్టుబడులు**

సన్ పెట్రోకెమికల్స్ సంస్థ రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నది. ఈ సంస్థ నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. ఈ సంస్థ 3,400 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది.

మెగా ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థ 11వేల కోట్ల పెట్టుబడులతో 2,160 మెగావాట్ల సామర్థ్యం గల పంప్డ్ స్టోరేజీ పవర్‌ప్లాంట్లను నెలకొల్పనుంది.

మెగా ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థ మరో 3వేల కోట్లను రాష్ట్రంలో పెట్టుబడి పెట్టి, వెయ్యి మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ (బీఈఎస్‌ఎస్) ప్లాంట్‌ను నెలకొల్పనుంది.మైత్రా ఎనర్జీ సంస్థ 7వేల కోట్లు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ సంస్థ 2,400 మెగావాట్ల సోలార్ సెల్, మరో 2,400మెగావాట్ల సోలార్ మాడ్యూల్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్‌ను నెలకొల్పనుంది.

**హడావిడిగా పాలసీ..** అందుకేనా క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం ఇటీవలే గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించింది. ఈ పాలసీకి క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. అయితే దావోస్ పర్యటనలో భాగంగా రాష్ట్రప్రభుత్వం విద్యుత్తు రంగంలో 66 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకున్నది. దావోస్ సదస్సుకు ముందే సర్కారు గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది. తాజాగా వచ్చిన పెట్టుబడులన్నీ గ్రీన్ ఎనర్జీ రంగానికి సంబంధించినవే. అంటే దావోస్ సదస్సుకు ముందే పాలసీ రూపొందించడం వెనుక ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించాలన్న ముందస్తు కుట్ర దాగి ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి. హడావిడిగా పాలసీ రూపకల్పన వెనుక ఇదే కోణం దాగి ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# రుణగ్రహీతలకు ఎస్బీఐ శుభవార్త..




బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్-బేస్డ్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎల్ఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది.

బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్-బేస్డ్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎల్ఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. దీంతో గృహ, వ్యక్తిగత రుణాలతోపాటు ఇతర రుణాలపై చెల్లించే ఈఎంఐలు తగ్గనున్నాయి. ఈ నూతన రేట్లు శనివారం నుంచి అమలులోకి వచ్చాయి. రిజర్వుబ్యాంక్ ఇటీవల రెపోరేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎస్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది.

దీంతో ఈబీఎల్ఆర్ రేటు పావు శాతం తగ్గించడంతో రేటు 9.15 శాతం నుంచి 8.90 శాతానికి దిగొచ్చింది. అలాగే ఆర్ఎల్ఎల్ఆర్ కూడా 8.50 శాతానికి దించింది. ఆర్బీఐ విధించిన రెపోరేటు ఆధారంగా బ్యాంకులు దీనికి అనుగుణంగా రుణాలపై వడ్డీరేట్లను నిర్ణయిస్తుంటాయి. సెంట్రల్ బ్యాంక్ గతవారంలో రెపోరేటును తగ్గించడంతో బ్యాంకులు ఒక్కొక్కటి రుణాలపై వడ్డీరేటును తగ్గిస్తున్నాయి. ఎస్బీఐ కూడా ఈ నిర్ణయం తీసుకున్నది. కానీ, మార్జినల్ కాస్ట్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్), బేస్‌రేటు, బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు(బీపీఎల్ఆర్)ని యథాతథంగా ఉంచింది బ్యాంక్.

ఎస్బీఐకి రూ.30 కోట్లు తెలంగాణకు చెందిన రిఫైనరీ కంపెనీ శీతల్ రిఫైనరీస్ లిమిటెడ్, మరికొన్ని సంస్థల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.30 కోట్లకుపైగా విలువైన ఆస్తులను రికవరీ చేసి ఎస్బీఐకి అప్పగించింది.

**మరిన్ని బ్యాంకులు కూడా..**

ఎస్బీఐ బాటలోనే మరిన్ని బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గించాయి. వీటిలో కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లు ఉన్నాయి. దీంట్లో కెనరా బ్యాంక్ ఆర్ఎల్ఎల్ఆర్‌తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును 9.25 శాతం నుంచి 9 శాతానికి దించింది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా బీఆర్ఎల్ఎల్ఆర్ వడ్డీరేటును 8.90 శాతానికి దించింది. ఈ వడ్డీరేట్లు ఈ నెల 10 నుంచే అమలులోకి వచ్చాయి. అలాగే ఈ నెల 7 నుంచి అమలులోకి వచ్చేలా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎల్ఎల్ఆర్ రేటుని 9.35 శాతం నుంచి 9.10 శాతానికి తగ్గించింది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ కూడా 9.10 శాతానికి తగ్గించగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రెపోతో అనుసంధానమై రుణాలపై వడ్డీరేటును 9.25 శాతం 9 శాతానికి తగ్గించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సైతం ఆర్ఎల్ఎల్ఆర్ వడ్డీరేటును 9 శాతానికి కోత పెట్టింది.

# బజాజ్ కన్స్యూమర్ కేర్ చేతికి విశాల్ పర్సనల్ కేర్

హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న విశాల్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ముంబై ఆధారిత బజాజ్ కన్స్యూమర్ కేర్ లిమిటెడ్ సొంతం చేసుకుంటున్నది. రెండు విడుతల్లో జరుగనున్న ఈ డీల్ విలువ రూ.120 కోట్లుగా అంచనా వేస్తున్నారు.




హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న విశాల్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ముంబై ఆధారిత బజాజ్ కన్స్యూమర్ కేర్ లిమిటెడ్ సొంతం చేసుకుంటున్నది. రెండు విడుతల్లో జరుగనున్న ఈ డీల్ విలువ రూ.120 కోట్లుగా అంచనా వేస్తున్నారు. విశాల్ పర్సనల్ కేర్‌లో తొలుత 49 శాతం వాటాను, ఆ తర్వాత మిగతా 51 శాతం వాటాను బజాజ్ కన్స్యూమర్ కేర్ కొనుగోలు చేయబోతున్నది. ఇక విశాల్ పర్సనల్ కేర్‌లో 2012లో ప్రైవేట్ ఈక్విటీ సంస్థ పీపుల్ క్యాపిటల్ పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు ఈ వాటాలనూ బజాజ్ కన్స్యూమర్ కేర్ కొనాల్సి ఉన్నది. కాగా, ప్రస్తుతం మార్కెట్‌లో బంజారా బ్రాండ్ పేరిట వివిధ శిరోజ, చర్మ సంరక్షణ ఉత్పత్తులను విశాల్ పర్సనల్ కేర్ విక్రయిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజా లావాదేవీ పూర్తయితే ఈ బ్రాండ్ బజాజ్ కన్స్యూమర్ కేర్ గూటికి వెళ్లిపోనున్నది. 'ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో బజాజ్ కన్స్యూమర్ కేర్ వ్యాపార కార్యకలాపాల బలోపేతానికి విశాల్ పర్సనల్ కేర్ కొనుగోలు వ్యూహాత్మకంగా కలిసిరాగలదు' అని ఈ సందర్భంగా బజాజ్ కన్స్యూమర్ కేర్ ఎండీ జైదీప్ నంది అన్నారు. శుక్రవారం జరిగిన తమ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో విశాల్ పర్సనల్ కేర్ కొనుగోలుకు ఆమోదం లభించినట్టు ఆయన చెప్పారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24) విశాల్ పర్సనల్ కేర్ రెవిన్యూ రూ.51 కోట్లుగా ఉన్నది. దీన్ని 1991లో స్థాపించారు. హెర్బల్ పౌడర్లు, అలోవెరా జెల్స్, షాంపూలు, హెయిర్ కేర్ పౌడర్లు అమ్ముతున్నది. ఏపీ, తెలంగాణసహా ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో దీనికి 70వేలకుపైగా ఔట్‌లెట్లున్నాయి. ఇదిలావుంటే కుష్రగ బజాజ్ నేతృత్వంలోని 2.5 బిలియన్ డాలర్ల విలువైన బజాజ్ గ్రూప్‌లోగల ఎఫ్ఎంసీజీ కంపెనీయే బజాజ్ కన్స్యూమర్ కేర్. గత ఆర్థిక సంవత్సరం దీని ఆదాయం రూ.967.71 కోట్లు, లాభం రూ.158.77 కోట్లుగా ఉన్నది. బజాజ్ ఆల్మండ్ డ్రాప్స్ ఆయిల్, కోకోనట్ ఆయిల్, సబ్బులు, సీరమ్స్, షాంపూలు, కండీషనర్లను అమ్ముతున్నది. ఇక ఈ డీల్‌తో ఉత్తరాది మార్కెట్లలో బంజారా బ్రాండ్‌ను విస్తృతపర్చాలని బజాజ్ భావిస్తున్నది.

# సెక్షన్‌వారీగా మ్యాపింగ్ ఆదాయ పన్ను (ఐటీ)

ఆదాయ పన్ను (ఐటీ) చెల్లింపుదారులు పాత ఐటీ చట్టం 1961లోని సెక్షన్లతో కొత్త ఐటీ బిల్లు 2025లోని క్లాజులను సరిపోల్చుకునే అవకాశాన్ని ఐటీ శాఖ కల్పించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల దాదాపు 65 ఏండ్ల ఐటీ చట్టం స్థానంలో నూతన ఐటీ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పాతదాంట్లో సెక్షన్లుంటే.. కొత్తదాంట్లో వాటికి బదులుగా కొన్ని క్లాజులను ప్రతిపాదించారు. దీంతో ఏ సెక్షన్.. ఏ క్లాజుగా మారిందో తెలియక ట్యాక్స్‌పేయర్స్ గందరగోళంలో పడిపోయారు. నిజానికి కొత్త ఆదాయ పన్ను విధానాన్ని ఎంచుకొనేవారికి ఈ సెక్షన్లతో ఎలాంటి పనీ లేదు. కానీ పాత ఆదాయ పన్ను విధానాన్ని అనుసరించేవా రికి సెక్షన్లు తప్పనిసరి.

వయసు ఆధారంగా గరిష్ఠంగా ఆయా పొదుపు, పెట్టుబడులు, ఖర్చులు, చెల్లింపులపై రూ.11 లక్షల నుంచి 15 లక్షలదాకా పన్ను మినహాయింపు ప్రయోజనాలను పొందవచ్చు మరి. దీంతో కొత్త ఐటీ చట్టంలో కీలకమైన సెక్షన్లను క్లాజులుగా మార్చడంతో ట్యాక్స్‌పేయర్స్ ఐటీ రిటర్నుల సమయంలో ఇబ్బందిపడే ప్రమాదం ఏర్పడుతున్నది. దీనిపైన అటు ట్యాక్స్‌పేయర్స్ నుంచి ఇటు ఎక్స్‌పర్ట్స్ నుంచి ఆందోళనలు, విమర్శలూ వెల్లువెత్తాయి. ఇక ఇప్పటికే పాత ఆదాయ పన్ను విధానం జోలికి వెళ్లకుండా ప్రతీ బడ్జెట్‌లో కొత్త ఆదాయ పన్ను విధానంలోనే సవరణలు చేస్తూ వస్తున్న మోదీ సర్కారు.. పాత ఆదాయ పన్ను విధానానికి పూర్తిగా చరమగీతం పాడేందుకే ఈ కొత్త ఐటీ బిల్లు, సెక్షన్ల మార్పు చేపట్టిందన్న ఆరోపణలూ వచ్చాయి.

ఈ క్రమంలోనే సెక్షన్ టు క్లాజ్ అర్థం చేసుకునేలా ఐటీ శాఖ వెబ్‌సైట్‌లో పాత ఆదాయ పన్ను చట్టంతో కొత్త ఆదాయ పన్ను బిల్లును మ్యాపింగ్ చేస్తూ అప్‌లోడ్ చేశారు. పాత ఐటీ చట్టాన్ని సరళతరం చేస్తామని కొత్త ఐటీ బిల్లును ఈ నెల 13న లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇందులో 2.60 లక్షల పదాలు, 536 సెక్షన్లు, 23 చాప్టర్లు, 57 టేబుళ్లున్నాయి. అలాగే ట్యాక్స్ ఇయర్ విధానాన్ని పరిచయం చేశారు. ప్రస్తుత చట్టంలో ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై), మదింపు సంవత్సరం (ఏవై)గా ఉండగా, వీటిని ట్యాక్స్ ఇయర్‌గా మార్చారు.

# అబ్బాయిలూ బీ కేర్ ఫుల్..



లవ్ అండ్ స్పేస్ డేటింగ్ సిమ్యులేషన్ గేమ్.. చైనాలో విపరీత ఆదరణ పొందుతోంది. అక్కడి అమ్మాయిలకు ఈ గేమ్ బాగా నచ్చుతోందట. ప్రతి నెలా సుమారుగా 60 లక్షల మంది యాక్టివ్ ప్లేయర్లు ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. అలాగే ఈ గేమ్ సృష్టికర్త ఏకంగా బిలియనీర్ అయ్యారని ఫోర్బ్స్ తన కథనంలో పేర్కొంది. అసలేంటీ లవ్ అండ్ స్పేస్ డేటింగ్ సిమ్యులేషన్ గేమ్.. చైనా యువతులకు అంతలా నచ్చడంలో కారణమేంటీ.. తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు.. ఇదిగో ఇలాగే మొదలౌతుంది ప్రతీ లవ్ స్టోరీ. గుండెల్లో గంటలు మోగకపోయినా.. నచ్చిన చిన్నది లేదా చిన్నోడు కనపించగానే కాస్త సన్నగానైనా మదిలో వీణలు మోగుతుంటాయి. గుండె వేగంగా కొట్టుకోవడం కామన్. ఆ తర్వాత వాళ్ల కళ్లల్లో పడాలనే తాపత్రాయం.. వారి దృష్టిని ఆకర్షించాలనే ప్రయత్నం.. అలా చూపులు కలిసిన శుభవేళ.. రెండు గుండెలు ఒక్కటే ప్రేమగీతం పాడుతుంటాయి. కొన్ని రోజులు బాగానే గడుస్తాయి. ప్రియా నిను చూడలేక అంటూ నిరంతరం వారి ధ్యాసే, ప్రతీ క్షణం వారి ఊహే, ఊహలు గుసగుసలాడే అంటూ మెసేజ్‌లు, వాట్సాప్ కాల్స్.. ప్రేమ యాత్రలకు బృందావనమూ, నందనవనమూ ఏలోనో అంటూ పార్కులు, పబ్బుల చుట్టూ షికార్లు.. ఆ తర్వాత మొదలౌతుంది అసలు సంగతి.

అతగాడికేమో.. ఉద్యోగం చేస్తుంటే పని ఒత్తిడి, జాబ్ లేకుంటే ఉద్యోగం సంపాదించాలనే టెన్షన్.. అటు అమ్మాయి సంగతీ అలాగే ఉంటుందనుకోండి. అయితే నచ్చిన వాడితో కాసేపు మనసు విప్పి మాట్లాడుకోవాలని, ప్రేమ మొదలైన రోజుల్లో మాదిరిగా చాటింగ్, ఫోన్ కాల్స్ చేయాలనే ఆశ. ఇక్కడ చూస్తే ఫుల్ బిజీ షెడ్యూల్, గతంలో మాదిరిగా సమయం కుదరకపోవచ్చు. ఇలాంటి సమస్యలు రిలేషన్‌షిప్, ప్రేమ.. పేరేదైనా సర్వసాధారణం. తమ రోజువారీ జీవితంలో ఏం జరిగిందనేదీ ప్రతిదీ తమ బాయ్ ఫ్రెండ్‌తో చెప్పుకోవాలని, కష్టసుఖాలు పంచుకోవాలని అనుకుంటారు అమ్మాయిలు. కానీ తమ బాయ్ ఫ్రెండ్ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, మెసేజులకు త్వరగా స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేస్తుంటారు. ప్రతీ ప్రేయసీ.. తన ప్రేమికుడిపై చేసే కంప్లైంట్స్ ఇవే.

అయితే ఈ సమస్యలకు సాంకేతికత సాయంతో చెక్ పెట్టే ప్రయత్నం చైనాలో జరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే ఏఐ బాయ్ ఫ్రెండ్స్ ఇప్పుడు చైనాలో నయా ట్రెండ్.

అక్కడ ఇప్పుడు డేటింగ్ సిమ్యులేషన్ గేమ్‌కు ఆదరణ పెరుగుతోంది. అలాగే ఈ ఏఐ బాయ్ ఫ్రెండ్స్‌ను సృష్టించిన వ్యాపారవేత్త ఏకంగా బిలియనీర్ అయ్యారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం.. డేటింగ్ సిమ్యులేషన్ గేమ్.. లవ్ అండ్ స్పేస్‌కు ప్రతి నెలా 60 లక్షల మంది యాక్టివ్ ప్లేయర్లు ఉన్నారు. షాంఘైకు చెందిన పేపర్ గేమ్స్ సంస్థ 2024 జనవరిలో ఈ లవ్ అండ్ స్పేస్ డేటింగ్ సిమ్యులేషన్ గేమ్ లాంచ్ చేసింది. ఈ గేమ్.. ఏఐ సాయంతో పనిచేస్తుంది. అలాగే ఐదు రకాల మగ గొంతులతో దీనిని రూపొందించారు. ఒక అమ్మాయి తన బాయ్ ఫ్రెండ్ ఎలా ఉండాలని కోరుకుంటుందో.. అలాంటి బాయ్ ఫ్రెండ్‌ను ఇందులో సృష్టించారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ వర్చువల్ బాయ్ ఫ్రెండ్.. అమ్మాయిలు లేదా యూజర్ల సందేశాలకు త్వరగా స్పందిస్తాడు. అలాగే వారి ఫోన్ కాల్స్‌కు వెంటనే సమాధానమిస్తూ, వారికి నచ్చినట్లు ఎంత సేపైనా ఓపికగా వింటూ, మాట్లాడుతూ ఉంటాడు. ఈ డేటింగ్ సిమ్యులేషన్ యాప్ ఇప్పుడు చైనా యువతులకు విపరీతంగా నచ్చేసింది. దీంతో పేపర్ గేమ్స్ సృష్టికర్త యావో రున్హావో బిలియనీర్ అయినట్లు ఫోర్బ్స్ తెలిపింది. యావో సంపద భారతీయ కరెన్సీ ప్రకారం 130 కోట్లకు చేరినట్లు తెలిపింది. అలాగే కంపెనీలోనూ మెజారిటీ వాటా యావో పేరిట ఉంది. ఈ స్మార్ట్ ఫోన్ గేమ్ ప్రస్తుతం చైనీస్, ఇంగ్లీష్, జపనీస్, కొరియన్ భాషలలో అందుబాటులో ఉంది. బాయ్ ఫ్రెండ్‌లకు ప్రత్యామ్నాయంగా ఉన్న లవ్ అండ్ స్పేస్ డేటింగ్ సిమ్యులేషన్ గేమ్ చైనా యువతులకు విపరీతంగా నచ్చుతున్న నేపథ్యంలో.. ఇది మన దాకా రాకముందే అబ్బాయిలూ మీ గర్ల్ ఫ్రెండ్‌ను కాస్త పట్టించుకోండి.. ఆమే చెప్పేది కాస్త ఓపికగా వింటూ, నచ్చినట్లు ఉండండి అంటున్నారు ఈ వార్త తెలిసిన నెటిజనం.

# కోడలికి ఎయిడ్స్ ఇంజెక్షన్..



అత్తగారింట్లో కోడలిని ముప్పు తిప్పలు పెట్టిన సంఘటనలు చూస్తూనే ఉన్నాం. ఇలాంటివి ప్రతీ ఇంట్లోనూ సర్వసాధారణమే అని అనుకుంటాం. కానీ కొన్ని ఘటనలు మాత్రం అంతకుమించి ఉంటాయి. కోడలిని అత్తామామ, కట్టుకున్న భర్త.. అత్తింట్లో ఎంత హింసకు గురి చేస్తారు అనేవి చాలానే చూసి ఉంటాం. కానీ ఈ ఘటన గురించి వింటే మాత్రం.. ఆ అత్తామామలు రాక్ష సుల కంటే దారుణం అని అనుకోక మానరు. ఎందుకంటే కోడలికి.. ఆ అత్తమామలు ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇచ్చారు. ఇంతకీ వాళ్లు ఎందుకు అలా చేశారు. ఆ కోడలికి అత్తగారింట్లో అడుగడు గునా వేధింపులే ఎదురయ్యాయి. భర్తను, అత్తామామలను ఎంత బాగా చూసుకున్నా.. వారు కనికరించలేదు. కూతురిలాగా చూడాల్సిన కోడలిని.. వారు కనీసం మనిషిగా కూడా చూడలేదు. పుట్టింటి నుంచి భారీగా కట్నం తీసుకువచ్చినా.. మరింత కట్నం తీసుకురావాలని ఒత్తిడి తీసుకువచ్చారు. వినకపోవడంతో ఆమెను చిత్రహింసలకు గురి చేశారు. ఈ క్రమంలోనే ఎంతకు తెగించారంటే.. అత్తమా మలు కలిసి.. కోడలికి ఎయిడ్స్ ఇంజెక్షన్ కూడా ఇచ్చారు. విషయం తెలుసుకున్న ఆ యువతి తండ్రి.. కోర్టును ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరాఖండ్‌లో జరిగిన ఈ ఘటన ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్ సహరాన్‌పూర్‌కు చెందిన ఒక యువతికి.. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌కు చెందిన అభిషేక్ అలియాస్ సచిన్‌తో పెళ్లి జరిగింది. 2023 ఫిబ్రవరి 15వ తేదీన వారి వివాహం జరిగింది. కట్నకానుకల కింద యువతి తల్లిదండ్రులు మొత్తంగా రూ.15 లక్షలు ముట్టజెప్పారు. ఈ క్రమంలోనే పెళ్లి జరిగిన కొన్నిరోజులు ఆ యువతి పట్ల భర్త, అత్తామామలు బాగానే ఉన్నా.. ఆ తర్వాతే వాళ్ల అసలు రాక్షసరూపం బయటికి వచ్చింది. కట్నం డబ్బులు కాకుండా.. స్కార్పియో కారు కొనాల ని.. అందుకు రూ.25 లక్షలు పుట్టింటి నుంచి తీసుకురావాలని.. ఆ యువతిని అత్తామామలు వేధించసాగారు.

అయితే జరిగిన విషయాన్ని పుట్టింటివారికి ఆ యువతి చెప్పగా.. అంత డబ్బు తాము ఇచ్చుకోలేమని వారు చెప్పడంతో.. ఆ యువతిని ఇంటి నుంచి పుట్టింటికి వెళ్లగొట్టారు. దీంతో గ్రామంలో పంచాయితీ పెద్దలను ఆశ్రయించ గా.. అత్తింటివారికి నచ్చజెప్పి ఆ యువతిని తిరిగి కాపురానికి పంపించారు. అయినప్పటికీ బుద్ధి మారని ఆ అత్తమామలు.. ఆమెను మరిన్ని డబ్బులు తీసుకురావాలనే వేధింపులు మాత్రం ఆపలేదు. అదనపు కట్నం తీసుకురావాలని ఆ యువతిని మానసికంగా, శారీరకంగా తీవ్ర చిత్రహింసలకు గురి చేశారు. ఈ క్రమంలోనే తమ కుమారుడికి మరో పెళ్లి చేస్తే.. మళ్లీ కట్నం వస్తుందని ఆశపడ్డ తల్లిదండ్రులు ఆ యువతిని హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి కలిగిన ఇంజెక్షన్‌ను ఆ యువతికి ఇచ్చారు. ఆ ఇంజెక్షన్ ఇచ్చిన కొన్నిరోజులకు ఆ యువతి తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆస్పత్రికి తీసుకెళ్లి మెడికల్ టెస్ట్‌లు చేయించగా.. ఆమెకు హెచ్ఐవీ సోకినట్లు డాక్టర్లు చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. దీంతో ఆమె భర్త అభిషేక్‌కు ఎయిడ్స్ టెస్ట్ చేయగా.. అతడికి హెచ్ఐవీ లేదని తేలింది. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులు ఆమె అత్తమామలపై అనుమానంతో.. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవ దంతో.. చివరికి బాధితురాలు తండ్రి స్థానిక కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో గంగో కొత్వాలి పోలీసులు.. అభిషేక్, అతని తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై వరకట్న వేధింపులు, దాడి, హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనంతరం ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# మహా కుంభమేళాలో మరో అగ్ని ప్రమాదం..



**మహా కుంభ్‌నగర్‌లో తరచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటుండటం.. తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటివరకు 2 సార్లు మహా కుంభమేళాలో ఫైర్ యాక్సిడెంట్లు జరిగాయి. తాజాగా శనివారం మరోసారి మహా కుంభమేళాలో అగ్ని ప్రమాదం జరిగింది. మహా కుంభ్‌నగర్‌లోని లవకుష్ ధామ్ శిబిరంలో ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు అధికారులు వెల్లడిం చారు. ఈ అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని.. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. అయితే ఈ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం ఏమీ జరగలేదని వెల్లడించారు.**

మహా కుంభమేళాలో మరోసారి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కుంభమేళా ప్రారంభం అయినప్పటినుంచి ఫైర్ యాక్సిడెంట్ జరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. గతంలో రెండుసార్లు అగ్ని ప్రమాదాలు జరగ్గా.. తాజాగా మళ్లీ మంటలు అంటుకున్నాయి. దీంతో టెంట్లు కాలిబూడిదయ్యాయి. అయితే ఈ అగ్ని ప్రమదాంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. మరికొన్ని రోజుల్లో మహా కుంభమేళా ముగియనున్న నేపథ్యంలో రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతోంది. ఈ క్రమంలోనే మహా కుంభమేళా నిర్వహణ కోసం.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. అనేక చర్యలు చేపడుతోంది. అయితే మహా కుంభమేళా సందర్భంగా మహా కుంభ్‌నగర్‌లో తరచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటుండటం.. తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటివరకు 2 సార్లు మహా కుంభమేళాలో ఫైర్ యాక్సిడెంట్లు జరిగాయి. తాజాగా శనివారం మరోసారి మహా కుంభమేళాలో అగ్ని ప్రమాదం జరిగింది.

మహా కుంభ్‌నగర్‌లోని లవకుష్ ధామ్ శిబిరంలో ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని.. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. అయితే ఈ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం ఏమీ జరగలేదని వెల్లడించారు. ఈ అగ్ని ప్రమాదం కారణంగా అక్కడ ఏర్పాటు చేసిన మండపాలు, టెంట్లు కాలిబూడిదయ్యాయి. కాగా ఈ అగ్ని ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు.

మహా కుంభమేళాలో ఇప్పటికే రెండుసార్లు అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఫిబ్రవరి 9వ తేదీన సెక్టార్-23లో గ్యాస్ సిలిండర్ లీకేజీ కారణంగా ఫైర్ యాక్సిడెంట్ సంభవించింది. వెంటనే ఫైరింజన్లను తరలించి మంటలను అదుపు చేశాయి. అంతకుముందు జనవరి 30వ తేదీన తొలిసారి అగ్నిప్రమాదం జరిగింది. ఛత్నాగ్ ఘాట్ వద్ద టెంట్ సిటీలో మంటలు చెలరేగి.. దాదాపు 10 టెంట్లు దగ్ధం అయ్యాయి. మొత్తం మీద.. మహా కుంభమేళా ప్రారంభం నుంచి అనేక అగ్నిప్రమాదాలు సంభవించాయి. జనవరి 19వ తేదీన గోరఖ్‌పూర్‌లోని గీతా ప్రెస్ క్యాంప్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనతో 150కి పైగా కుటుంబాలు ప్రభావితం అయ్యాయి. ఆ అగ్నిప్రమాదానికి గ్యాస్ సిలిండర్ లీకేజీ కారణమని తెలుస్తోంది. అయితే గీతా ప్రెస్ వ్యక్తులు మాత్రం అగ్నిప్రమాదం బయటి వారి వల్ల జరిగిందని పేర్కొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ

## విద్యా విప్లవం మనం సామాజిక సేవలో

## బహుజన చైతన్య యాత్ర బనవాసి గ్రామం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది



. ఎమ్మిగనూరు ఏప్రిల్ 26 శనివారం పిల్లల చదువులు పట్ల క్రమశిక్షణ పిల్లలపై తల్లిదండ్రుల బాధ్యత పేద బడుగు బలహీన వర్గాల గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల విద్య అభ్యున్నతికై బనవాసి గ్రామంలో ట్యూషన్ క్లాసు పిల్లలకు సొసైటీ ద్వారా పలకలు పుస్తకాలు పెన్నులు మొదలగునవి ఉచితంగా అందజేయడం జరుగుతుందిఈ కార్యక్రమా నికి విచ్చేయుచున్న ముఖ్య అతిథిగా పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వధ్యక్షులు1) డా" మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు మల్లెల గ్రూప్ అధినేత సామాజికవేత్త2) పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్"యు రాము మార్కెట్ యార్డ్ సూపర్వైజర్పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సలహాదారులు3) బి దేవప్రసన్న రాజు (STU)పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి4)పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీసలహాదారులుకమలే గణేష్ 5) పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ న్యాయ సలహాదారుల "సి నాగప్ప అడ్వకేట్ ఎమ్మిగనూరుపూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీవ్యవస్థాపక అధ్యక్షులుసింగనేటి నరసన్నఅనుబంధ సంఘాలు1) పూలే అంబేడ్కర్ స్టూడెంట్ ఫెడరేషన్2) లిబహుజన ఆటో యూనియన్3) లిబహుజన రైతు కూలీ సంఘం4) లిఎస్ ఎఫ్ ఆర్ మహిళా చైతన్య వేదికకమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుచున్నాను

# నందవరం పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ కేశవ్

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



నందవరం ఏప్రిల్ 26 శనివారం పోలీస్ స్టేషను సబ్ ఇన్స్పెక్టర్ కొత్తగా బాధ్యతలు చేపట్టిన శ్రీ కేశవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన దేశాయ్ నెట్వర్క్ అదినేత మరియు మండల టిడిపి నాయకులు శ్రీ గురురాజ్ దేశాయ్ .

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, దేశాయ్ యూత్ అద్యక్షులు సాదిక్, తోట పాండు, కె.శివ, అబ్దుల్, తెలుంగు యువత అద్యక్షులు అజయ్, అనిల్, చాకలి హనుమన్న మరియు దేశాయ్ యూత్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కోన వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 26



సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోనా వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోనా వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమ్మిగనూరు ఏప్రిల్ 26 శనివారం.జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారత పౌరుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో, గోనెగండ్ల,నందవరం మండలలొ జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీమతి రేఖగౌడ్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించటం జరిగింది .....ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, రవి ప్రకాష్, కర్ణం రవి,గానిగ బాషా, బీసీ






నాగరాజు, వినయ్,శ్యామ్, ఎల్లప్ప,మునిస్వామి,పవర్ స్టార్, నరేష్, రాజు,సిల్వర్ వెంకటేష్, రామంజి, అశోక్ రాజు, చంద్ర, ఇర్ఫాన్,అక్బర్, నాగేంద్ర, మహబూబ్, పరుశురాం,ప్రసాద్ శెట్టి, ఖాసిం సాహెబ్, మాలిక్, సుభాన్, జానీ, ఉస్మాన్, అంజి,రామాంజినేయులు,భాస్కర్, హనుమంతు, గబ్బర్ సింగ్, మధు, వెంకటేష్, మునిస్వామి, రంగస్వామి, ఇబ్రహీం, ఇనాయతుల్లా, రవి, గోకారి ఖాసిం, విరేష్, జన సైనికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

జనసేన పార్టీ ఎమ్మిగనూరు.

# జిల్లాలో ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## పబ్లిక్ ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాట్లు ఉండాలి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 26

జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, సమస్య ఉన్న చోట నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు త్రాగునీరు, సాలిడ్ వేస్ట్ లిక్విడ్ మేనేజ్మెంట్ పై మున్సిపల్ కమిషనర్ల తో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉష్ణోగ్రతలు తీవ్రతగా ఉన్నాయని, ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. నీటి సమస్య ఉన్న ప్రదేశాలలో టాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు.. ఘన పదార్థాల సేకరణ తర్వాత శుద్ధి చేయడం ప్రధాన అంశమని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా డంపింగ్ అనేది ఉండరాదని అన్నారు. ఈ వ్యర్థ పదార్థాల డంపింగ్ సంబంధించిన స్థల కేటాయింపు పై తాసిల్దారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు వ్యర్థాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో తప్పకుండా చలివేంద్రాలు ఉండేలా ఏర్పాట్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట వెంకటగిరి, శ్రీ కాళహస్తి, మున్సిపల్ కమిషనర్ లు వెంకటేశ్వర్లు, చిన్నయ్య, పజుల్లా, వెంకట్రామిరెడ్డి, గిరి కుమార్, ఈ ఈ పబ్లిక్ హెల్త్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మే 11 నుండి 13వ తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు

- మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 26

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక వసంత్సోవాలను పురస్కరించుకుని మే 6వ తేదీ ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేయనున్నారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఈ ఉత్సవాల కారణంగా మే 6 మరియు మే 10 నుండి 13వ తేదీ వరకు కల్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.



# మత్స్యకార సేవలో... అనే థీమ్ తోమత్స్యకార సముద్ర చేపల వేట నిషేధ భృతి పంపిణీ

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 26 :




మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం మత్స్యకారుల సేవలో.. సముద్ర చేపల వేట నిషేధ భృతి కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుడగట్లపాలెం, శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభోత్సవ చేయనున్న కార్యక్రమాన్నికి వర్చువల్ గా స్థానిక జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, అన్ని సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సముద్ర చేపల వేట నిషేధిత భృతి పంపిణీ కార్యక్రమాన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి బుడగట్ల పాలెం, శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రారంభించనున్నారని అన్నారు. రొయ్యలు, చేప జాతులకు సంతోనోత్పత్తి సమయం కాబట్టి , ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు 61 రోజుల సముద్ర చేపల వేట నిషేధ కాలంలో ఎటువంటి జీవనోపాధి ఉండదు కాబట్టి వారి ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒకే విడదలో 20 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆక్వా జోన్ తో సంబంధం లేకుండా ఆక్వా కల్చర్ చేసుకునే రైతులకు యూనిట్ కి 1.50 పైసలతో విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. పులికాట్ ముఖద్వారం, రోడ్లు, పాఠశాల ఏర్పాటు వంటి ఆక్వా రైతులు సమస్యలను కలెక్టర్ కు విన్నవించగా సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు. చిల్లకూరు, కోట తదితర మండలాలలో వెనుకబడిన గ్రామాలు ఉన్నాయని ప్రభుత్వ సహకారం మేరకు వారికి సహాయ%శీ%, సమస్యల పరిష్కార దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రానున్న వర్షాకాలంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలో చిల్లకూరు, కోట, వాకాడు, సూళ్లూరుపేట మరియు తడ మండలంలోని 3947 మంది మత్స్యకారుల లబ్దిదారులకు గాను ఏడు కోట్ల 89 లక్షల 40 వేల రూపాయలను లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, మత్స్యకారుల వేట నిషేధ కాల%శీ%కు సంబంధించి వారి జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అందరీ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులులైనా మత్స్యకారులకు రూ. 20 వేలు నిషేధ భృతి ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని తెలిపారు. మత్స్యకారుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వారికి ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. మత్స్యకారుల సేవలో అనే థీమ్ తో సముద్ర చేపల వేట నిషేధ భృతి పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు..ఈ కార్యక్రమం అనంతరం జిల్లాలోని లబ్ధిదారుల మత్స్యకారులకు ఏడు కోట్ల 89 లక్షల రూ.40 వేల రూపాయల (7,89,40.000) మెగా చెక్కును ఎమ్మెల్యే తో కలిసి అందజేసిన జిల్లా కలెక్టర్.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, మత్స్యకార సంఘాలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**మత్స్యకార సముద్ర చేపల వేట నిషేధ భృతి పంపిణీ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయ శ్రీ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**జిల్లాలోని చిల్లకూరు, కోట, వాకాడు, సూళ్లూరుపేట, తడ మండలంలోని 3947 మంది మత్స్యకారుల లబ్ధిదారులకు గాను ఏడు కోట్ల 89 లక్షల 40 వేల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ : డా. ఎస్ వెంకటేశ్వర్**

**మత్స్యకారుల సంక్షేమం దిశగా.. రాష్ట్ర ప్రభుత్వం : సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

# ఇకపై యూపీఐ లిమిట్ రూ.5 లక్షలు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్ధవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల




మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్ధవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియరీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది.

రూ.5 లక్షలకు యూపీఐ లిమిట్ పెంపు

ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటా మని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటులోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# సీనియర్ సిటిజన్లకు శుభవార్త.. వాటిపై ట్యాక్స్ లిమిట్ పెంపు..



కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు పలు ప్రయోజనాలు ప్రకటించింది. పొదుపు పెట్టుబడులపై ట్యాక్స్ పరిమితిని రూ.1 లక్షకు పెంచడంతో పాటు పలు కీలక నిర్ణయాలు ఉన్నాయి. దీంతో సీనియర్ల చేతిలో ఎక్కువ డబ్బు మిగలనుంది.

ఈనెల తొలిరోజున ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక మార్పులను ప్రకటించారు. అందులో అత్యంత కీలకమైనది కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం. ఈ నిర్ణయం ప్రజల వినియోగ సామర్థ్యాన్ని, పొదుపును పెంచుతుందని కేంద్రం చెబుతోంది. అలాగే 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఈసారి బడ్జెట్‌లో పలు ప్రయోజనాలు కల్పించారు. వారికి పన్ను ప్రయోజనాలు కల్పించారు. వివిధ అంశాలకు సంబంధించిన పన్ను పరిమితులను పెంచి భారీ ఊరట కల్పించారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే సీనియర్ సిటిజన్లకు అదిరే శుభవార్త అందించింది కేంద్రం. డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై మూలం వద్ద పన్ను రూ.50 వేలు దాటితే 10 శాతంగా ఉండగా దానిని ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.1 లక్షకు పెంచుతున్న ట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటి గ్యారెంటీ రిటర్న్ ఇచ్చే పెట్టుబడులు పెట్టే సీనియర్లకు ఈ నిర్ణయం బిగ్ రిలీఫ్ ఇస్తుందని చెప్పవచ్చు. అలాగే బడ్జెట్ 2025లో అద్దె ఆదాయంపై వార్షిక టీడీఎస్ పరిమితిని సైతం పెంచారు. ప్రస్తుతం అద్దె ఆదాయం రూ.2.40 లక్షలు దాటితే టీడీఎస్ వర్తిస్తుండగా.. దానిని ఒక్కసారిగీ రూ.6 లక్షలకు పెంచారు. దీంతో రిటైర్మెంట్ తర్వాత అద్దె ఆదాయంపై ఆధారపడి జీవిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పవచ్చు. సాధారణంగా లిమిట్ దాటిన తర్వాత అద్దె చెల్లింపులై టెనెంట్లు 10 శాతం టీడీఎస్ తగ్గించి రెంట్ పే చేస్తారు.

ఇప్పుడు రూ.6 లక్షల వరకు పరిమితి ఇవ్వడంతో 10 శాతం ట్యాక్స్ సీనియర్ సిటిజన్ల చేతికి అందనుంది. వారికి ఆర్థిక భరోసా కలగనుంది. ఫైనాన్స్ బిల్ 2025 పరిధిలోని టీడీఎస్, టీసీఎస్‌లో మార్పులు చేయడం ద్వారా ట్యాక్స్ పేయర్లకు మేలు జరుగుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. విదేశీ విద్య కోసం పంపించే డబ్బులపై టీసీఎస్ ఎత్తివేయడం విద్యార్థుల తల్లిదండ్రులపై భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విదేశాల్లో చదువుల కోసం పిల్లలకు డబ్బులు పంపించే అవకాశం లభిస్తుందని చెప్పారు. వడ్డీ ఆదాయం, డివిడెండ్ ఆదాయాలపై సీనియర్ సిటిజన్లకు టీడీఎస్ పరిమితిని రెండింతలు చేశారు.

రెంటు ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.6 లక్షలకు పెంచారు. సీనియర్ సిటిజన్లకు అందించిన ముఖ్యమైన ప్రయోజనాల్లో వ్యక్తిగత ఆదాయపు పన్ను సైతం ఉంటుంది. ఆదాయపు పన్ను పరిమితిని కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షలకు పెంచడం సీనియర్ సిటిజన్ ట్యాక్స్ పేయర్లకు భారీ ఊరట కల్పించనుంది. అలాగే నేషనల్ సేవింగ్స్ స్కీమ్ విత్ డ్రాలపైనా ట్యాక్స్ మినహాయింపులు కల్పించారు. ఇది ట్యాక్స్ లయబిలిటీ సమస్య లేకుండా ఎక్కువ ఆదాయం అందుకునేందుకు దోహదపడుతుంది. అలాగే దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహిస్తుంది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం భారీ ఊరట కల్పిస్తుంది.

# ఐటీ విభాగం ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు



వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపులు కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ క్రమంలో కొత్త పన్ను విధానంపై కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ రవి అగర్వాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై 90 శాతం మంది ట్యాక్స్ పేయర్లు కొత్త విధానంలోకి మారతారని అంచనా వేశారు.

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు భారీ ఉపశమనం కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది కేంద్రం.

ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానాన్ని మరింత ఉన్నతీకరించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ రవి అగర్వాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

90 శాతానికిపైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారిపోతారని అంచనా వేశారు. ఇప్పటికే పాత పన్ను విధానం నుంచి కొత్త విధానంలోకి 75 శాతం మంది ట్యాక్స్ పేయర్లు మారిపోయారని తెలిపారు.

'కొత్త పన్ను విధానంలో ఎలాంటి తగ్గింపులు, మినహాయింపులు ఉండవు. దీంతో ట్యాక్స్ నిపుణుల అవసరం లేకుండానే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు.

సాధారణ పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం వెల్లడించేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు. ఐటీఆర్- 1 ఫామ్ ద్వారా ముందుగానే వారి ఆదాయ వివరాలు, టీడీఎస్ వంటివి నమోదై ఉంటాయి.' అని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు.

ఐటీఆర్-యూలతో రూ.8,500 కోట్లు

గత సంవత్సరం 90 వేల మంది ట్యాక్స్ పేయర్లు తప్పుడు లేదా బోగస్ మినహాయింపులు క్లెయిమ్ చేస్తూ రిటర్నులు దాఖలు చేశారని రవి అగర్వాల్ తెలిపారు. ఆ తర్వాత సవరించిన రిటర్నులు సమర్పించి రూ.1000 కోట్ల వరకు పన్ను చెల్లించారని పేర్కొన్నారు. 90 లక్షల మంది ఐటీఆర్-యూ (అప్‌డేటెడ్ ఐటీఆర్)లు సమర్పించడంతో ప్రభుత్వానికి రూ.8500 కోట్లు పన్నులు వచ్చాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా హ్యూమన్ ఇంటెలిజెన్స్ వినియోగించడం ద్వారా వివిధ రకాల డేటాను ఎలక్ట్రానిక పద్ధతిలో విశ్లేషించడం ద్వారా ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారుల పూర్తి సమచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.

బోగస్ తగ్గింపు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తే దొరికిపోతారని హెచ్చరించారు సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్. సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది సరైన వివరాలు నమోదు చేస్తున్నారని, దీంతో ఎక్కువ మంది ఐటీ రిటర్నులను స్క్రూటినీ చేయాల్సిన అవసరం రావడం లేదని తెలిపారు.

ఏఐ సహా అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు నొక్కి చెప్పారు. ట్యాక్స్ పేయర్లు జాగ్రత్తగా అన్ని ఆదాయాల వివరాలు వెల్లడించాలన్నారు.

# నిత్యం నరకం చూస్తున్న విద్యార్థినులు!

ప్రయాణ ప్రాంగణాలు, రైల్వే స్టేషన్లు వంటి పబ్లిక్ ప్లేసుల్లో టాయిలెట్లు, బాత్రూంలు దారుణంగా ఉండడం గురించి మన అందరికీ తెలిసిందే. కానీ అంతకు మించిన స్థాయిలో నీచంగా ఉన్నాయి ఓ సర్కారు హాస్టల్లో. అక్కడుండేదంతా అమ్మాయిలే కాగా.. ఏ ఒక్క బాత్రూంకు కూడా తలుపులు లేవు. కనీసం పరిశుభ్రంగా కూడా లేవు. ఈ విషయంపై విద్యార్థినులు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా లాభం లేకపోగా.. ఎట్టకేలకు ఓ ఆధికారి చర్యలు చేపట్టారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఉన్నా లేకపోయినా.. పెద్ద పెద్ద భవనాలు, పరిశుభ్రమైన టాయిలెట్లు మాత్రం మనకు కనిపిస్తూనే ఉంటాయి. నిర్వహణ కూడా చక్కగానే ఉంటుంది. కానీ 120 మంది విద్యార్థులు ఉంటున్న ఓ సర్కారు హాస్టల్లోని టాయిలెట్లు, బాత్రూంలకు మాత్రం తలుపులు కూడా లేవు. నిత్యం కంపు వాసన వస్తున్నా.. మూత్ర విసర్జన, మల విసర్జన, స్నానాలు చేసేటప్పుడు తోటి విద్యార్థులు చూస్తున్నా.. తప్పని సరి పరిస్థితుల్లో వారు తమ అవసరాలను తీర్చుకోవాల్సి వస్తోంది. ఈ దారుణమైన పరిస్థితిని ఎదుర్కుంటున్న ఆ విద్యార్థులు ఎవరు, ఇది ఎక్కడ జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఉత్తర కర్ణాటకలోని కొప్పల్ తాలూకా బేటగేరిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి చెందిన వసతి గృహం పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారిపోయింది. అక్కడ మొత్తంగా 120 మంది విద్యార్థినులు ఉండి చదువుకుంటుండగా.. సరిపడా బాత్రూంలు, టాయిలెట్లు లేవు. ఉన్న వాటికి కూడా అసలు తలుపులే లేవు. ఏమాత్రం పరిశుభ్రంగా లేని ఆ బాత్రూంలు, టాయిలెట్లనే ప్రస్తుతం విద్యార్థినులు వాడుకుంటున్నారు. మల, మూత్ర విసర్జనలతో పాటు స్నానాలు చేయాలన్నా తోటి విద్యార్థులకు కనిపించే పరిస్థితి.

అయినా సరే చదువుకోవాలంటే వీటన్నిటినీ తట్టుకోవాల్సి వస్తుండగా.. విద్యార్థినులు నిత్యం నరకం చూస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై అనేక సార్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి ఫిర్యాదు చేశారు. కానీ ఎలాంటి ఉపయోగమూ లేకపోవడంతో.. పైఅధికారులకు సంప్రదించారు. ఈక్రమంలోనే సమగ్ర శిక్షా విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్ హెచ్ అంజినప్ప జనవరి 16వ తేదీన సదరు పాఠశాలను తనిఖీ చేశారు. బాలికలు చెప్పినట్లుగా ఆ హాస్టల్లో నిర్వహణ సరిగ్గా లేదని.. బాత్రూంలు, టాయిలెట్లకు కనీసం తలుపులు కూడా లేవని నివేదిక ఇచ్చారు.

ముఖ్యంగా ఆ బడి ప్రధానోపాధ్యాయురాలు నిధులు దాచుకుంటూ నిర్వహణపై పూర్తి నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఆమె చేస్తున్న తప్పుల వల్ల పిల్లలు శిక్షను అనుభవిస్తున్నారని వివరించారు. పరిశుభ్రత లేకపోవడం వల్ల దోమలు పెరిగి అనేక మంది విద్యార్థినులు అనారోగ్యం పాలెట్లు చెప్పుకొచ్చారు. అలాగే రోజూ దుర్వాసనతో మరింత ఇబ్బంది పడుతున్నారని.. ఈ సమస్యల వల్ల కనీసం చదువుపై కూడా పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారని స్పష్టం చేశారు.

దీంతో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శ్రీశైల్ బిరిదార్ జనవరి 20వ తేదీన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి బిడాగర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వు ఇంకా అమలు కాలేదు. కానీ వెంటనే ఆమెపై చర్యలు తీసుకుని బడిని బాగు చేస్తామని అధికారులు వివరిస్తున్నారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.





# మహిళకు ఎమ్మెల్యే ఫ్లయింగ్ కిస్.. కేసు నమోదు...

ఓ మహిళ పట్ల ఒక ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఆ ఎమ్మెల్యే తనకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని ఆ మహిళ ఆరోపించింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. ఆ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీగా వెళ్లిన ఆ ఎమ్మెల్యే.. ఓ మహిళను చూస్తూ అసభ్యంగా సైగలు చేశారని.. ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. 70 స్థానాలకు గానూ ఒకే విడతలో ఇవాళ ఎన్నికలు నిర్వహిస్తుండగా.. ఈనెల 8వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ఉవ్విళ్లూరుతుండగా.. ఈసారైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ పీఠం కైవసం చేసుకునేది ఎవరు అనేది తేలాలంటే శనివారం వరకు ఆగాల్సిందే. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఓ ఆప్ ఎమ్మెల్యే తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆప్ ఎమ్మెల్యే దినేష్ మోహానియా.. ఒక మహిళ పట్ల తీవ్ర అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రచారానికి వెళ్లిన దినేష్ మోహానియా.. ఒక మహిళకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చారన్న వార్త ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలోనే రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు. దినేష్ మోహానియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఢిల్లీలోని సంగం విహార్ నియోజకవర్గం నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దినేష్ మోహానియా.. తాజాగా మరోసారి అదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల తన నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన దినేష్ మోహానియా.. ఓ మహిళతో అనుచితంగా ప్రవర్తించడంతో పాటు ఆమెను చూస్తూ సైగలు చేసినట్లు బాధితురాలు ఆరోపించారు. ఆ తర్వాత ఆమెకు ఫ్లయింగ్ కిస్ ఇవ్వడంతో.. ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆ?గ్రహం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. ఎన్నికల ర్యాలీలో భాగంగా దినేష్ మోహానియా ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ వీడియో వైరల్ కావడంతో ఎమ్మెల్యేపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అయితే ఇలాంటి వివాదాలు దినేష్ మోహానియాకు ఇప్పుడు కొత్తేమీ కాదు. గత ఏడాది కూడా సంగం విహార్ నియోజకవర్గంలోని రోడ్డు పక్కన పండ్ల వ్యాపారితో ఆయన దురుసుగా ప్రవర్తించడంతో అతడిపై కేసు నమోదు అయింది. ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు..

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు అడుగు పెట్టనున్నారనే వార్తలు.. ఇప్పుడు భారత ఇంటెలిజెన్స్ వర్గాలను అలర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా పీఓకేలో ఏర్పాటు చేయనున్న ఓ కార్యక్ర మానికి హమాస్ సీనియ ర్ నేత ఒకరు పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇందులో హమాస్‌తోపాటు లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర సంస్థలకు చెందిన నేతలు కూడా హాజరుకానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భారత నిఘా వర్గాలు అప్రమత్తం అయ్యాయి. హమాస్ మిలిటెంట్లను అంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు.. గత కొంత కాలంగా గాజా స్ట్రిప్‌పై భీకర దాడులు జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గాజాలోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ సైన్యం.. సొరంగాల్లో దాక్కొని ఉన్న హమాస్ నేతలను వెంటపడి మరీ హతమార్చుతోంది. ఈ క్రమంలోనే హమాస్‌కు కంచుకోటగా ఉన్న



గాజాలో వారి ఆటలు సాగడం లేదు. దీంతో ఇతర ప్రాంతాలపై పట్టు సాధించేందుకు హమాస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఉగ్రవాద స్థావరాలను అడ్డాగా మారిన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ ప్రవేశించనున్నట్లు ఊహాగానాలు వెల్లువెత్తుతు న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి హమాస్ నేత హాజరవుతుం డటం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు అడుగు పెడుతున్నారనే ప్రచారం నేపథ్యంలో భారత ఇంటెలి జెన్స్ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. బుధవారం కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా.. పీవోకేలో అల్ అక్సా ఫ్లడ్స్ పేరుతో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దొమి పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఇందులో హమాస్ సహా ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, ఇతర సీనియర్ నాయకులు కూడా పాల్గొననున్నట్లు తెలుస్తోంది. హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దొమి ప్రసంగానికి సంబంధించి కరపత్రాలు, ఇతర మార్గాల్లో పీఓకేలో ప్రచారం చేస్తున్నారు. అయితే తన ప్రసంగంలో ఖలీద్ కద్దొమి.. కాశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడవచ్చని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఇందుకు పీఓకేలో ఉన్న జిహాదీ సంస్థలు ఇన్నేళ్లుగా వారు చేస్తున్న పోరాటాలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. మసూద్ అజర్ సోదరుడు తల్హా సైఫ్, అస్గర్ ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు కూడా ఈ సభకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. జమ్మూ కాశ్మీర్‌పై మంగళవారం హై లెవల్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని అమిత్ షా పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం సహా పలు కీలక అంశాలపై దృష్టిసారించాలని అధికారులకు కేంద్రమంత్రి సూచించారు. కాశ్మీర్‌లో వాహనాల తనిఖీలను కూడా ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఇక గతేడాది ఆగస్ట్‌లో హమాస్ నేతలతో లష్కరే తోయిబా టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్.. ఖతార్ రాజధాని దోహాలో భేటీ అయ్యాడు. అయితే 2018లో సైఫుల్లా ఖలీద్‌ను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌కు ఈ సైఫుల్లా ఖలీద్ సన్నిహితుడు కావడం గమనార్హం.

# కొడుకు మూఢనమ్మకానికి తల్లి బలి!

డిజిటల్ యుగంలోనూ పలువురు మూఢ విశ్వాసాలపై నమ్మకం పెంచుకుంటున్నారు. వాటిని పక్క వారికి చెబుతూ వారు కూడా పాటించేలా చేస్తున్నారు. తాజాగా చదువుకుని ఉద్యోగం చేస్తున్న ఓ యువకుడు తల్లికి పక్షవాతం వచ్చింది. ఎవరో కిరోసిన్ తాగిస్తే పక్షవాతం నయం అవుతుంద ని చెప్పగా.. వెంటనే ఆ పని చేశాడా యువ కుడు. ఫలితంగా తల్లి ప్రాణాలు కోల్పోయింది. దీంతో తన వల్లే తల్లి చనిపోయిందంటూ సదరు యువకుడు గుండెలవిసేలా రోదిస్తు న్నారు. మధ్య ప్రదేశ్‌లోని భోపాల్ గంగా నగర్ మురికి వాడ ప్రాంతానికి చెందిన 48 ఏళ్ల మంగళ బామ్నేరేకు భర్తతో పాటు కుమారుడు ఉమేష్ బామ్నేరే ఉన్నాడు. అయితే 32 ఏళ్ల వయసు కల్గిన ఇతడు ప్రస్తుతం స్క్రాప్ డీలర్‌గా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి 28వ తేదీ రోజు మంగళ బామ్నేరేకు పక్షవా తం సోకింది. అయితే పక్కింట్లో ఉన్న పలువురు కిరోసిన్ తాగిస్తే పక్షవాతం నయం అవుతుందని చెప్పగా.. దాన్ని నమ్మాడు ఉమేష్ బామ్నేరే. వెంటనే తన తల్లికి కిరోసిన్ తాగించాడు. దీంతో మంగళ పరిస్థితి విషమించింది. విషయం గుర్తించిన ఉమేష్ వెంటనే తల్లిని స్థానికంగా ఉన్న గౌతమ్ నగర్‌లోని నారియలే?డలోని ఆస్పత్రికి తరలించాడు. కానీ ఆమె పరిస్థితి మరింత విషమించడంతో అక్కడి వైద్యులు మంగళను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో తల్లిని కాపాడుకునేందుకు ఉమేష్ వెంటనే ఎయిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే సదరు మహిల కిరోసిన్ తాగడం వల్లే ఆమె పరిస్థితి క్షీణించినట్లు గుర్తించిన వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన కమలా నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మంగళ వద్దకు వెళ్లి వాంగ్మూలం తీసుకోగా.. తన కుమారుడు ఉమేష్‌యే కిరోసిన్ తాగించినట్లు చెప్పింది. ఆపై ఉమేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా.. పక్షవాతం సోకిన వారికి కిరోసిన్ తాగిస్తే నయం అవుతుందని తనకు కొందరు చెప్పారని.. అందుకే తల్లికి కొంచెం కిరోసిన్ తాగించినట్లు వివరించాడు.



## రెడింగ్టన్‌లో ఐఫోన్16పై ఆఫర్లు

దేశవ్యాప్తంగా యాపిల్ ఫోన్లను విక్రయిస్తున్న రెడింగ్టన్.. ఐఫోన్లపై భారీ రాయితీ కల్పిస్తున్నది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఐఫోన్ 16ఈపై పలు బ్యాంకుల కార్డులపై రూ.4 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా యాపిల్ ఫోన్లను విక్రయిస్తున్న రెడింగ్టన్.. ఐఫోన్లపై భారీ రాయితీ కల్పిస్తున్నది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఐఫోన్ 16ఈపై పలు బ్యాంకుల కార్డులపై రూ.4 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్బీఐ బ్యాంకులకు చెందిన క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసిన వారికీ ఈ ప్రత్యేక ఆఫర్ వర్తించనున్నది. అలాగే రూ.6 వేల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ పొందవచ్చును.

# ఆరేండ్లలో రద్దీ రెట్టింపు హైదరాబాద్

ఎయిర్‌పోర్టులో రాబోయే ఆరేండ్లలో ప్రయాణీకుల రద్దీ దాదాపు రెట్టింపు కానుందని జీఎమ్మార్ గ్రూప్ అంచనా వేస్తున్నది. ఇక్కడి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జీఎమ్మార్ గ్రూప్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో రాబోయే ఆరేండ్లలో ప్రయాణీకుల రద్దీ దాదాపు రెట్టింపు కానుందని జీఎమ్మార్ గ్రూప్ అంచనా వేస్తున్నది. ఇక్కడి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని (ఆర్‌జీఐఏ) జీఎమ్మార్ గ్రూప్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) సీఈవో ప్రదీప్ ఫణికర్ పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 2030-31నాటికి హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ప్యాసింజర్ ట్రాఫిక్ ఏటా 50 మిలియన్ల (5 కోట్లు)కు చేరవచ్చన్నారు.

ప్రస్తుతం 29 మిలియన్లు (2.9 కోట్లు)గా ఉండొచ్చని చెప్పారు. 'దేశంలోని మెట్రో నగరాల్లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఎయిర్‌పోర్టుల్లో హైదరాబాద్ ముందున్నది. గత ఏడాది మార్చికల్లా విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీ 2.5 కోట్లుగా ఉన్నది. ఈ ఏడాది మార్చి ఆఖరుకు 2.9 కోట్లుగా రికార్డు కాగలదు. 2031 మార్చి 31 నాటికి ఇది 5 కోట్లను తాకుతుందని నమ్ముతున్నాం.' అని ప్రదీప్ తెలియజేశారు. నిజానికి ఇప్పటికే ఏటా 4 కోట్ల ప్రయాణీకుల రద్దీని తట్టుకునేలా ఎయిర్‌పోర్టులో కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధిపర్చినట్టు చెప్పారు. 2008లో 1.2 కోట్ల ప్రయాణీకుల రద్దీ సామర్థ్యంతో ఈ ఎయిర్‌పోర్టును నిర్మించిన సంగతి విదితమే. కాగా, 2023తో పోల్చితే గత ఏడాది ఎయిర్‌పోర్టుకు 36 లక్షల ప్రయాణీకులు పెరిగారని ప్రదీప్ వివరించారు. ఢిల్లీలో మినహా దేశంలోని మరే ఇతర ఎయిర్ పోర్టుల్లోనూ ఈ స్థాయి పెరుగుదల లేదని గుర్తుచేశారు.



### కార్గో టెర్మినల్ విస్తరణ

ఎయిర్‌పోర్ట్‌లో ప్రస్తుతమున్న కార్గో టెర్మినల్‌ను దాదాపు రూ.215 కోట్లతో విస్తరించే దిశగా వెళ్తున్నామని, రూ.155 కోట్లతో కొత్తగా మరో టెర్మినల్ నిర్మించబోతున్నామని మొత్తం రూ.370 కోట్ల పెట్టుబడి పెట్టనున్నామని ప్రదీప్ ఈ సందర్భంగా వెల్లడించారు. నూతన టెర్మినల్‌తో వార్షిక సామర్థ్యం 4 లక్షల టన్నులకు చేరగలదన్నారు. మే నెలలో నిర్మాణం పూర్తి కావచ్చని, జూన్ లేదా జూలైనాటికి అందుబాటులోకి రావచ్చన్నారు. కాగా, ఈ విమానాశ్రయంలో ప్రస్తుతం గంటకు 34-35 విమానాల రాకపోకలు జరుగుతున్నాయని, 42దాకా కూడా వచ్చిపోయే సామర్థ్యం ఇక్కడి రన్‌వేలకు ఉందని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) రూ.2,700 కోట్లకుపైగా ఏకీకృత నిర్వహణ ఆదాయాన్ని అందుకున్నామని, ప్రయాణీకుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా రాబోయే సంవత్సరాల్లో 10 శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. అయితే 65-70 శాతం ఏరోనాటికల్ వైపు నుంచే ఆదాయం వస్తున్నదన్న ఆయన ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 1.80 లక్షల టన్నుల కార్గో రవాణా జరుగవచ్చన్న ఆశాభవాన్ని కనబర్చారు. ఇది గతంతో పోల్చితే 20 శాతం ఎక్కువ. ఇక అంతర్జాతీయ షిప్పింగ్ నుంచే మెజారిటీ ఆదాయం వస్తున్నది. ఎర్ర సముద్రంలో సంఘర్షణలతో ఇంటర్నేషనల్ కార్గో పెరిగిందన్నారు. కాగా, జీహెచ్ఐఏఎల్‌లో జీఎమ్మార్ గ్రూప్‌నకు 74 శాతం వాటా ఉంటే.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వాలకు 13 శాతం చొప్పున వాటాలున్నాయి.

### హైదరాబాద్ టూ మదీనా

హైదరాబాద్ నుంచి సౌదీ అరేబియాలోని మదీనాకు నూతన విమాన సర్వీసులను ఇండిగో ఎయిర్‌లైన్స్ శుక్రవారం ప్రారంభించింది. వారంలో మూడు రోజులపాటు ఈ విమానాలు నడుస్తాయి. సోమ, గురు, శనివారాల్లో ఈ సర్వీసులుంటాయి. ప్రయాణ సమయం 5 గంటల 47 నిమిషాలు. ఈ సర్వీసులతో మిడిల్‌ఈస్ట్‌కు దక్షిణాసియా, ఆగ్నేయాసియాల నుంచి వెళ్లే ప్రయాణీకులకు హైదరాబాద్ చక్కని వేదిక కాగలదన్న విశ్వాసాన్ని ఎయిర్‌పోర్ట్ సీఈవో ప్రదీప్ ఫణికర్ వెలిబుచ్చారు.

## ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లు



వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్, విద్యార్థి తదితర తాకట్టు లేని రుణాలు పెరుగుతుండటం, క్యాపిటల్ మార్కెట్లలో ఉత్సాహంగా నడుస్తున్న ఊహాజనిత డెరివేటివ్స్ ట్రేడింగ్‌లు ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వర్ రావు ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్, విద్యార్థి తదితర తాకట్టులేని రుణాలు పెరుగుతుండటం, క్యాపిటల్ మార్కెట్లలో ఉత్సాహంగా నడుస్తున్న ఊహాజనిత డెరివేటివ్స్ ట్రేడింగ్‌లు ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వర్ రావు ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ఎకానమీతో అవకాశాలూ.. ఇబ్బందులూ రెండూ ఉన్నాయన్నారు. శుక్రవారం ఇక్కడ సూక్ష్మ ఆర్థిక, బ్యాంకింగ్, ఫైనాన్స్ అంశాలపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) కోజీకోడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో రావు పాల్గొన్నారు. మాట్లాడుతూ.. స్వల్పకాలిక లాభాలపై ఉత్సుకత.. వ్యక్తుల్లో దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను కనుమరుగయ్యేలా చేస్తున్నదన్నారు. అందుకే ఆర్థిక సంస్థలు రుణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండకూడదని, కస్టమ ర్లకూ ఆర్థికపరమైన విషయాల్లో ఉన్న రిస్కులను తెలియజేసి.. వారిలో అవగాహనను పెంచాలని సూచించారు. మోసాల నుంచి వినియోగదారు లను రక్షించడంలో ఆర్థిక అక్షరాస్యతే కీలకమన్నారు.

## కియా సెల్టోస్ 2025 వెర్షన్



సరికొత్త సెల్టోస్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది కియా ఇండియా. పాతదాంతో పోలిస్తే ఈ నయా వెర్షన్‌ను భారీ మార్పులు చేసినట్లు, ముఖ్యంగా టెక్నాలజీ పరంగా యువతను ఆకట్టుకునే విధంగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

సరికొత్త సెల్టోస్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది కియా ఇండియా. పాతదాంతో పోలిస్తే ఈ నయా వెర్షన్‌ను భారీ మార్పులు చేసినట్లు, ముఖ్యంగా టెక్నాలజీ పరంగా యువతను ఆకట్టుకునే విధంగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కారు రూ.11.13 లక్షల నుంచి రూ.20.5 లక్షల లోపు ధరల శ్రేణిలో లభించనున్నది. ఎనిమిది అంగుళాల ఇన్ఫోటెన్‌మెంట్ స్క్రీన్, ఎల్ఈడీ హెడ్‌లైట్స్, ఎల్ఈడీ ఫాగ్ ల్యాంప్స్, గ్లాస్ బ్లాక్ ఎక్స్‌టీరియర్, ఆరు స్పీకర్ ఆడియో సిస్టమ్, స్టీరింగ్-మౌంటెడ్ కంట్రోల్స్, టైప్-సీ చార్జింగ్ పోర్ట్, రియర్ ఏసీ వెంట్స్, 1.5 లీటర్ల పెట్రోల్, టర్బో పెట్రోల్, టర్బో డీజిల్ ఇంజిన్‌తో తయారు చేసింది.

## గ్రాన్యూల్స్ చేతికి స్విస్ సంస్థ

రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ స్విట్జర్లాండ్‌కు చెందిన కరెన్సీ సీహెచ్ఎఫ్ 20 మిలియన్లు. మన కరెన్సీలో రూ.192 కోట్లకు పైమాటే. అంతర్జాతీయ కస్టమర్లను ఆకట్టుకోవడానికి, సీడీఎంవో సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోలు జరిపినట్లు కంపెనీ సీఎండీ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కొనుగోలు ఒప్పందం ఈ ఏడాది తొలి అర్థభాగం నాటికి పూర్తికాగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న థెరపెటిక్స్ సెగ్మెంట్‌తోపాటు సీడీఎంవో విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోనున్నట్లు ప్రకటించారు. చికిత్సా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

## ఆగని సూచీల నష్టాలు

స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. వరుసగా నాలుగోరోజూ శుక్రవారం కూడా సూచీలు భారీగా నష్టపోయాయి. వాహన, ఫార్మా, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు భారీగా జరగడం, విదేశీ నిధుల తరలింపు కొనసాగుతుండటంతో మదుపరులు అమ్మకాల బటన్ నొక్కారు. స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. వరుసగా నాలుగోరోజూ శుక్రవారం కూడా సూచీలు భారీగా నష్టపోయాయి. వాహన, ఫార్మా, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు భారీగా జరగడం, విదేశీ నిధుల తరలింపు కొనసాగుతుండటంతో మదుపరులు అమ్మకాల బటన్ నొక్కారు. ఫలితంగా వారాంతం ట్రేడింగ్‌లో ఇంట్రాడేలో 600 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 424.90 పాయింట్లు కోల్పోయి 75,311 వద్ద నిలిచింది. మరోసూచీ నిఫ్టీ 117.25 పాయింట్లు పతనం చెంది 22,795.90 వద్ద నిలిచింది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 685.8 పాయింట్లు, నిఫ్టీ 163.6 పాయింట్ల చొప్పున నష్టపోయాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల తరలింపుకొనసాగుతుండటం, అమెరికా టారిఫ్ పెంపు ప్రతిపాదనలో మదుపరుల్లో ఆందోళన నెలకొన్నదని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సీ తెలిపారు. ఐటీ, టెలికం, వాహన, రియల్టీ, ఆయిల్‌అండ్ గ్యాస్ రంగ షేర్లలో అత్యధికంగా అమ్మకాలు జరిగాయి. కుప్పకూలిన వాహన రంగ షేర్లు వాహన రంగ షేర్లు కుప్పకూలాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఎలక్ట్రిక్ వాహనాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించుకునే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉండటంతో ఆటోమొబైల్ రంగ షేర్లు 6 శాతం వరకు నష్టపోయాయి. వీటిలో అత్యధికంగా మహీంద్రా అండ్ మహీంద్రా షేరు 6.07 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు టీవీఎస్ మోటర్ 3.81 శాతం, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ 2.64 శాతం, అపోలో టైర్స్ 2.49 శాతం, టాటా మోటర్స్ 2.46 శాతం, అశోక్ లేలాండ్ 2.05 శాతం, హీరో మోటోకార్ప్ 1.45 శాతం, బజాజ్ ఆటో 1.40 శాతం, మారుతి సుజుకీ, ఎంఆర్ఎఫ్ షేర్లు కుదేలయ్యాయి. మొత్తంగా బీఎస్ఈ ఆటో ఇండెక్స్ 2.60 శాతం తగ్గి 48,135.22 వద్ద నిలిచింది. వీటితోపాటు అదానీ పోర్ట్స్, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు కూడా నష్టపోయాయి. కానీ, టాటా స్టీల్, లార్సెన్ అండ్ టుబ్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి.

## ముక్కులో వేలు పెట్టుకుని ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టించిన మస్క్ కుమారుడు..



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎవరికీ భయపడరు. ఆయనే అందరినీ భయపెడుతుంటారు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ తాజాగా ఆయన్నే భయపెట్టాడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కుమారుడు. ముఖ్యంగా ముక్కులో వేలు పెట్టుకుని మరీ ఈ నాలుగేళ్ల బుడతడు ట్రంపునకు ముచ్చెమటలు పట్టించాడు. దెబ్బకు యూఎస్ అధ్యక్షుడు క్వీన్ విక్టోరియా బహుమతిగా ఇచ్చిన.. 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించినట్లు తెలుస్తోంది. ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కథ ఇదేనా మరేదైనాఉందాఇప్పుడు తెలుసుకుందాం.

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి అందరికీ తెలిసిందే. ఏమాత్రం భయం, బెరుకు లేకుండా అందరినీ భయపెట్టే ఈయన్నే తాజాగా మస్క్ కుమారుడు భయపెట్టినట్లు తెలుస్తోంది. కేవలం ముక్కులో వేలు పెట్టుకునే ట్రంపునకు మచ్చెమటలు పట్టించినట్లు అర్థం అవుతుంది. దీంతో భయంతో అల్లాడిపోయిన ట్రంప్.. క్వీన్ విక్టోరియా బహుమతిగా ఇచ్చిన 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను మార్చేశారట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుండగా.. అసలు మస్క్ కుమారుడు అంతగా ఏం చేశాడో తెలుసుకోవాలని చూస్తు న్నారు.

టెస్లా, ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు అయిన ఎలాన్ మస్క్ ఇటీవలే తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన విషయం అందరికీ తెలిసిందే. వైట్ హౌస్‌లోని ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ ఓ సమావేశంలో పాల్గొన్నారు. అయితే ఈక్రమంలోనే మస్క్ కుమారుడు లిటిల్ ఎక్స్ అక్కడ తెగ అల్లరి చేశాడు. ఒక్కచోట కూర్చుకుండా అటూ ఇటూ తిరుగుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా మస్క్ తలపైకి ఎక్కి కూర్చుని మరింత సందడి చేశాడు. ఇదంతా మనకు తెలిసిందే కాగా.. ఒకానొక క్షణంలో డొనాల్డ్ ట్రంప్ పక్కనే నిల్చుని ముక్కులో వేలు పెట్టుకున్నాడు. ఆపై దాన్ని తీసి డెస్క్‌పై రాశాడు. దీన్ని గమనించిన ట్రంప్.. ఆ చేష్టలకు భయపడిపోయినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే తాజాగా ఆ డెస్క్‌ను తన ఆఫీసు నుంచి తొలగించాడని పలు మీడియా కథనాలు వివరిస్తున్నాయి. అయితే డెస్క్‌ను మారుస్తున్నట్లు ట్రంప్ ట్రూత్ ద్వారా పోస్టు చేసి మరీ చెప్పాడు. ముఖ్యంగా ఓవల్ ఆఫీసులోని 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించానని చెప్పుకొచ్చారు. దాని స్థానంలో సీఅండ్‌ఓ డెస్క్‌ను పెట్టించినట్లు వివరించారు. అలాగే ఇది తాత్కాలికం మాత్రమేనని చెప్పారు. శ్వేతసౌధంలోని 7 డెస్కుల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశం అధ్యక్షుడికి ఉంటుందని.. ఈ సీఅండ్‌ఓ డెస్క్‌ను గతంలో జార్జ్ బుష్, మరికొందరు అధ్యక్షులు వాడారన్నారు. ఇప్పటి వరకు ఇక్కడున్న రెజల్యూట్ డెస్క్‌ను మరమ్మతుల కోసం పంపించామన్నారు. అది చాలా అత్యవసరం అని చెప్పగా.. మస్క్ కుమారుడు చేసిన చేష్టల వల్లే ట్రంప్ దీన్ని మార్చారని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా ట్రంప్ చాలా శుభ్రతను పాటిస్తారని.. కానీ ఇటీవలే మస్క్ కుమారుడు చేసిన పనుల వల్లే ఈ టేబుల్ మార్చారంటూ పెద్ద ఎత్తున కథనాలు వస్తున్నాయి. మరి దీనిపై అటు ట్రంప్, ఇటు మస్క్ ఎలా స్పందిస్తారో చూడాలి.

**మస్క్ కుమారుడు లిటిల్ ఎక్స్ అక్కడ తెగ అల్లరి చేశాడు. ఒక్కచోట కూర్చుకుండా అటూ ఇటూ తిరుగుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా మస్క్ తలపైకి ఎక్కి కూర్చుని మరింత సందడి చేశాడు.**

# మహిళల ఖాతాల్లోకి రూ.2500



శివరామచారి మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికలకు ముందు ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చిన విధంగా ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధం అయింది. ప్రతీ నెల మహిళల ఖాతాల్లో రూ.2500 జమ చేస్తామని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. అర్హులైన మహిళల అకౌంట్లలో నెలకు రూ.2500 చొప్పున అందించనున్నట్లు తెలిపింది. వచ్చే నెల 8వ తేదీ నుంచే ఈ పథకాన్ని ప్రారంభిస్తామని.. స్వయంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికార పగ్గాలు చేపట్టింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను బీజేపీ శాసనసభా పక్షం ఎన్నుకోగా.. ఆమె ఇటీవలె రామ్‌లీలా మైదానంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో పాలనపై రేఖా గుప్తా ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చేందు కు.. తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఇప్పటికే సీఎం రేఖా గుప్తా స్పష్టం చేశారు. అందులో భాగంగానే తొలి రోజు నుంచే కీలక నిర్ణయాలను తీసుకోవడం ప్రారంభిం చారు.

అదే సమయంలో ఢిల్లీ ఎన్నికల మేనిఫేస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం.. మహిళలకు నెల నెలా అకౌంట్లలో రూ.2500 జమ చేస్తామని.. తాజాగా ముఖ్యమంత్రి రేఖా గుప్తా స్పష్టం చేశారు. ఢిల్లీలోని అర్హులైన మహిళలకు మార్చి 8వ తేదీ నుంచి నెలకు రూ.2,500 మొత్తాన్ని వారి ఖాతాల్లోకి జమచేయనున్నట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును ప్రకటించిన తర్వాత మాట్లాడిన ఆమె.. హామీలన్నింటినీ బీజేపీ నెరవేరుస్తుందని చెప్పింది. అయితే ఈ పథకం ఢిల్లీ కొత్తగా తీసుకువచ్చేది కాదు. గతంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం.. మహిళ లకు ప్రతీ నెలా అందించింది. ఇక ఎన్నికల వేళ.. తాము ఢిల్లీలో మళ్లీ అధికారంలోకి వస్తే అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ. 2,100 ఇస్తామని ప్రకటించింది. అందుకు ప్రతిగా.. తాము అధికారంలోకి వస్తే రూ. 2,500 ఇస్తామని బీజేపీ ప్రకటించింది.

ఢిల్లీ ఎన్నికల వేళ బీజేపీ ఇచ్చిన హామీలు

అర్హులైన మహిళలకు నెలకు రూ.2500

రూ. 500కే గ్యాస్ సిలిండర్.. హెూలీ, దీపావళి పండగలకు ఒక్కో ఉచిత సిలిండర్

గర్భిణీలకు రూ.21 వేలు సాయం, 6 పోషకాహార కిట్లు అందజేత

మురికివాడల్లో నివసించే ప్రజలకు రూ.5 లకే భోజనం

ఢిల్లీలోని ప్రజలందరికీ ఉచితంగా రూ.10 లక్షల వైద్య చికిత్స

ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలను సాకారం చేయడం.. ఢిల్లీలోని 48 మంది బీజేపీ ఎమ్మెల్యేల బాధ్యత అని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. మహిళలకు ఆర్థికంగా సహాయం అందించేందుకు తమ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అన్నింటినీ కచ్చితంగా నెరవేరుస్తామని తేల్చి చెప్పారు. మార్చి 8వ తేదీ నాటికి మహిళల ఖాతాల్లో తప్పకుండా డబ్బులు జమ చేస్తామని తెలిపారు. ఇక ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను బీజేపీ 48 స్థానాలు కైవసం చేసుకుంది. 10 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలతో ప్రతిపక్షానికి పరిమితం అయింది.

## దొంగతనాలు చేసి ప్రియురాళ్లను కుంభమేళా తీసుకెళ్లిన యువకులు..

దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది ప్రముఖులు ప్రయాగ్‌రాజ్ చేరుకుని పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఈక్రమంలోనే ఓ ఇద్దరు యువకులు కూడా తమ ప్రియురాళ్లతో అక్కడకు వెళ్లి పుణ్య స్నానాలు అచరించాలనుకున్నారు. కానీ వారి వద్ద డబ్బులు లేకపోయేసరికి దొంగతనాలకు పాల్పడ్డారు. మొత్తంగా లక్షల్లో చోరీ చేసి ఆ పాపపు సొమ్ముతోనే కుంభమేళాకు వెళ్లారు. కానీ తిరిగొచ్చేసరికి పోలీసులు వచ్చి షాక్ ఇచ్చారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన అజయ్ శుక్లా, సంతోష్ కోరిలు స్నేహితులు. అయితే వీరిద్దరూ చెరో అమ్మాయిని ప్రేమిస్తున్నారు. ఈక్రమంలోనే నలుగురూ కలిసి తిరుగుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు. ఇటీవలే కుంభమేళా ప్రారంభం కాగా.. ఈ రెండు జంటలు కలిసి అక్కడకు వెళ్లాలనుకున్నారు. ఈక్రమంలోనే అజయ్, సంతోష్‌లు ఇద్దరూ కలిసి డబ్బుల కోసం దొంగతనాలు చేయాలనుకున్నారు. ఎంత ఎక్కువ మొత్తంలో దోచేస్తే అంత బాగా ఎంజాయ్ చేయొచ్చని భావించారు. ఈక్రమంలోనే ద్వారకానగర్‌లోని అనేక ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డారు. బంగారు ఆభరణాలు సహా, దొరికినకాడికి నగదును దోచేశారు. ఆపై ప్రియురాళ్లను తీసుకుని ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా వెళ్లారు. అక్కడే పుణ్య స్నానాలు చేస్తూ.. ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు. అయితే తమ ఇళ్లల్లో చోరీలు జరిగిన బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. ఈక్రమంలోనే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు. చోరీ జరిగిన స్థలాల్లో నిందితుల వేల ముద్రలు గుర్తించారు. ఈక్రమంలోనే 15 చోట్ల చోరీలకు పాల్పడింది అజయ్, సంతోష్‌లేనని తేల్చారు. ఆపై వారి సెల్ ఫోన్ల సిగ్నల్ ఆధారంగా కుంభమేళా వెళ్లినట్లు గుర్తించారు. దీంతో వారిని పట్టుకునేందుకు పోలీసులు సైతం కుంభమేళా వెళ్లారు. కానీ అక్కడ భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో వారిని గుర్తించలేకపోయారు. తిరిగి మధ్య ప్రదేశ్ చేరుకున్నారు. అజయ్, సంతోష్‌లు కుంభమేళాల నుంచి ప్రియురాళ్లను తీసుకుని తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఈక్రమంలోనే పోలీసులు వీరిద్దరినీ అరెస్ట్ చేశారు. మొత్తంగా 4 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆపై విచారణ జరపగా.. తామే ఈ దంగతనాలను పాల్పడ్డట్లు నిందితులు ఒప్పుకున్నారు. మొత్తంగా 15 చోట్ల చోరీలు చేయగా.. రూ.7 లక్షల విలువైన సొమ్మును కాజేసినట్లు చెప్పారు. అయితే ఇందులో ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు చేసినట్లు కూడా స్పష్టం చేశారు.

## లేని శాఖకు మంత్రి.. 20 నెలలుగా బాధ్యతల నిర్వహణ..

పంజాబ్ ప్రభుత్వం ఉనికిలో లేని ఓ శాఖకు మంత్రిని కేటాయించింది. గత 20 నెలలుగా ఆయన ఈ శాఖపై బాధ్యతలు కూడా నిర్వహిస్తు న్నారు. అయితే ఎట్టకేలకు ఈ తప్పును గుర్తించి న సర్కారు.. దాన్ని సవరించేందుకు ఓ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో విషయం వెలుగు లోకి రాగా.. ప్రజలంతా ముక్కున వేలేస్కుంటు న్నారు. ముఖ్యంగా బీజేపీ అయితే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఉనికిలోనే లేని ఓ శాఖకు పంజాబ్ ప్రభుత్వం ఓ మంత్రిని కేటాయించింది. ఆయన కూడా ఏడాదిన్నర కాలంగా ఆ బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. అయితే 20 నెలల తర్వాత సర్కారు.. ఈ విషయాన్ని గుర్తించింది. దీంతో దాన్ని సవరించేందుకు ఓ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీన్ని గుర్తించిన ప్రజలు, ప్రతిపక్షాలు ముక్కున వేలేసుకుంటుండగా.. బీజేపీ మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఇదేం చోద్యమంటూనే.. పరిపాలను ఆమ్ ఆద్మీ పార్టీ జోక్‌గా తీసుకుందని చెప్పుకొచ్చింది.

2022వ సంవత్సరంలో పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా ఆమ్ అద్మీ పార్టీ విజయం సాధించింది. ఈక్రమంలోనే ఆప్ భగవంత్ మాన్‌ను ముఖ్యమంత్రిని చేసింది. అయితే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మే నెలలో కుల్దీప్ సింగ్ ధలివాల్‌కు రెండు శాఖలు కేటాయిస్తూ మంత్రిగా ప్రకటించారు. ముఖ్యంగా ఎన్ఆర్ఐ వ్యవహారాలు సహా అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలను అప్పగించింది. ఇదంతా బాగానే ఉండగా.. 2024 చివరలో పంజాబ్ ప్రభుత్వం మరోసారి పునర్వ్యవస్థీకరణ చేసింది. ముఖ్యంగా 2024 సెప్టెంబర్ నెలలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆధ్వర్యంలో సర్కారు నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే తాజాగా దీన్ని మారుస్తున్నంటూ మరోసారి గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అయితే గతంలో విడుదల చేసిన దాంట్లో మంత్రి కుల్దీప్ సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికిలో లేదని కూడా చెప్పుకొచ్చింది. దీన్ని గుర్తించిన ప్రజలు సహా ప్రతిపక్షాలు ముక్కున వేలేస్కుంటున్నాయి. కానీ బీజేపీ మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. అసలు సీఎంకు కూడా తెలియని ఓ శాఖను మంత్రికెలా కేటాయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పంజాబ్‌లో పాలనను ఆమ్ ఆద్మీ పార్టీ ఒక జోక్‌గా తీసుకుందని బీజేపీ ఆరోపించింది. అసలు ఉనికిలోనే లేని శాఖకు మంత్రిని కేటాయించడం ఏంటని.. అందులోనూ దానికి ఆయన 20 నెలలుగా బాధ్యతలు నిర్వహించడం ఏంటోనంటూ వ్యగ్యాస్త్రాలు విసిరింది. ఈ విషయం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు కూడా తెలియకపోవడం దారుణం అని చెప్పుకొచ్చింది. అసలు పంజాబ్ సర్కారు పరిస్థితి ఎలా ఉందో ఈ ఒక్క విషయం చూస్తేనే అర్థం అయిపోతుందంటూ మండిపడింది. ప్రస్తుతం ఈ వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# మందులు వాడినా దగ్గు తగ్గట్లేదా.. ఈ విటమిన్ లోపం కావచ్చు..!



ఎన్ని జలుబు, దగ్గు వదల్లేదా..? ఎన్ని మందులు వాడినా, రెమిడీస్ ఫాలో అయినా దగ్గు నుంచి ఉపశమన దొరకట్లేదా..? దగ్గు వల్ల ఒళ్లు నొప్పులు, అలసట కూడా ఇబ్బంది పెడుతున్నాయా..? మీ సమాధానం అవును అయితే.. మీరు దీర్ఘకాలిక దగ్గుతో బాధపడున్నారని అర్థం. క్రానిక్ కఫ్‌కు విటమిన్ బి12 లోపం కావచ్చు. విటమిన్ బి12 ను కో బాలమిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్, ఇది చెమట, మూత్రం ద్వారా శరీరం నుంచి సులభంగా బయటకు వెళ్లిపోతుంది. ఇందువల్ల ప్రజలు తరచుగా విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటారని ప్రముఖ పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ అన్నారు. విటమిన్ బి12 లోపం కారణంగా దీర్ఘకాలిక దగ్గు సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. దగ్గుకు, విటమిన్ బి12 మధ్య ఉన్న సంబంధం గురించి నమామి అగర్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో స్టేర్ చేశారు. విటమిన్ బి12 మెండుగా ఉండే ఆహార పదార్థాల గురించీ మనతో షేర్ చేసుకున్నారు.

విటమిన్ బి12, దీర్ఘకాలిక దగ్గుకు సంబంధం ఏమిటి.. విటమిన్ బి12 సహజంగా మన రోజువారీ ఆహారంలో లభిస్తుంది. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ కథనం ప్రకారం, ఇది కేంద్రకామ్లాల సంశ్లేషణలో, ఎర్ర రక్తకణాలు ఏర్పడడానికి, యాంటీబాడీల ఉత్పత్తికి, నాడీ కణపు మైలిన్ తొడుగు ఉత్పత్తికి ఉపయోగపడుతుంది. మెదడు, నరాల కణాల పనితీరు, అభివృద్ధిలో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుంది. ది అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లోని ఒక అధ్యయనం ప్రకారం, దీర్ఘకాలిక దగ్గును ఇంద్రి నరాల వ్యాధి ద్వారా వర్గీకరించారు. విటమిన్ బి12 లోపం కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది, ఇది వివిధ వైకల్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక దగ్గును తగ్గించడానికి.. విటమిన్ బి12 రిచ్ ఫుడ్స్ తీసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు.?

విటమిన్ బి12 ఎంత తీసుకోవాలి.. ప్రకారం, మీ వయస్సు, ఆహారపు అలవాట్లు, వైద్య పరిస్థితి, అనేక ఇతర అంశాలపై ఆధారపడి విటమిన్ %బి%12 తీసుకోవలసి ఉంటుంది. అయినప్పటికీ, పిల్లలకు సగటున 0.4-1.2 మైక్రోగ్రాములు తీసుకోవాలి, యువకులు 1.8 నుంచి 2.4 వరకు తీసుకోవాలి. పెద్దలు 2.4% వరకు తీసుకోవచ్చు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు 2.6 నుంచి 2.8 విటమిన్ బి12 తీసుకోవలసి ఉంటుంది.

సాల్మన్.. డేటా ప్రకారం, 100-గ్రాముల సాల్మన్‌లో 3.2 విటమిన్ బి12 ఉంటుంది. అంతేకాకుండా, సాల్మన్ చేపలలో ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇది విటమిన్ బి12 లోపాన్ని తీర్చడమే కాదు.. శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. పెరుగులో ప్రొబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయని మనకు తెలుసు, దీనిలో విటమిన్ విటమిన్ బి12 కూడా మెండుగా ఉంటుంది. డేటా ప్రకారం, 100-గ్రాముల పెరుగులో 0.8 విటమిన్ బి12 ఉంటుంది, ఇది జీవక్రియ, నరాలు, కణాల అభివృద్ధిక సహాయపడుతుంది. డేటా ప్రకారం ఒక పెద్ద ఉడికించిన గుడ్డులో 0.6 విటమిన్ బి12 ఉంటుంది. గుడ్డులో ప్రోటీన్, అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, విటమిన్ బీ6, విటమిన్ ఏ, ఐరన్, జింక్, కాపర్, మెగ్నీషియం వంటి పోషకాలూ అధికంగా ఉంటాయి. పప్పులలో పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6, సి, ఇ, కె వంటి విటమిన్లు ఉంటాయి. క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, కాపర్, ఐరన్, జింక్ వంటి ఖనిజ లవణాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం శనగలు విటమిన్ బి12 ప్రధాన వనరులలో ఒకటి. నట్స్, విత్తనాలు.. మీరు మొక్క ల ఆధారి త ఆహారం తీసుకుంటే, శరీ రంలో విటమిన్ బి12 లోపాన్ని నివారించడానికి బాదం, జీడిపప్పు, పొద్దు తిరుగుడు గింజలు, నువ్వులు, అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.











## మీ అందం కాపాడుకోవడానికి..

అందమైన, మృదువైన, బిగుతైన చర్మం కావాలని, మేని ప్రకాశవంతంగా మెరవాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అందాన్ని రెటింపు చేసుకోవడానికి ఏవేవో క్రీమ్‌లు వాడతారు, రకరకాల బ్యూటీ ట్రీట్మెంట్స్ తీసుకుంటూ ఉంటారు. సౌందర్యాన్ని మెరుగుపరచుకోవడానికి పోషకాహారం కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. చర్మ ఆరోగ్యానికి పోషకాహారం ఎంత ముఖ్యమో.. కొన్ని ఆహారాలకూ దూరంగా ఉండటమూ అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. మీరు అందంగా ఉండటానికి.. ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోకూడదో ఈ స్టోరీలో చూద్దాం. ఉప్పు లేకపోతే.. ఆహారానికి రుచు రాదు. అయితే, ఉప్పు అతిగా తింటే.. చర్మ ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మితంగానే ఉప్పు తీసుకోవాలని అంటున్నారు. ప్రాసెస్ చేసిన, ప్యాకేజ్ ఫుడ్‌లో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారం తినకపోవడమే మంచిది.



కాఫీ అతిగా వద్దు.. కొంతమందికి కాఫీని అతిగా తాగుతుంటారు.. రోజుకు ఐదారు కప్పులు లేపేస్తుంటారు. అయితే, కాఫీ ఎక్కువగా తాగితే.. అందం తరిగిపోతుందని నిపుణులు అంటున్నారు. కాఫీలో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది.. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీంతో చర్మం నిగారింపు కోల్పోతుంది. దీనివల్ల చిన్నతనంలోనే వయసు పైబడిన ఛాయలు చర్మంపై కనిపిస్తాయి. మీ అందాన్ని రక్షించుకోవడానికి..కాఫీ మితంగా తాగడం మేలు.?

చాక్లెట్స్ వద్దు.. అమ్మాయిలు చాక్లెట్స్ అంటే ఎంతో ఇష్టపడుతుంటారు. అయితే చాక్లెట్స్ ఎక్కువగా తింటే.. శరీరంలో చక్కెర శాతం పెరిగితే చిన్నవయస్సులోనే చర్మంపై ముడతలు గీతలు ఏర్పడతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. చక్లెట్స్ తక్కువగా తినండి. అలాగే స్వీట్స్ కూడా మితంగా తీసుకోండి.





ఈ ఆహారం వద్దు.. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే ఆహారం అధికంగా తింటే.. మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. మీరు మొటిమల సమస్యను నివారించడానికి.. పాస్తా, కేక్స్, వైట్ బ్రెడ్ వంటి ఆహారానికి మితంగా తినండి.

## ఉప్పు ఎక్కువైతే...

వంటల్లో అన్ని వేసి చూడు.. నన్ను వేసి చూడు.. ఇలా ఉప్పు అంటుందట. అవును వండినప్పుడు ఉప్పు ఎక్కువైనా, తక్కువైనా వాటిని తినడానికి అంతగా ఇష్టపడరు. ఉప్పు సరిగ్గా ఉండాలి. అయితే, అనుకోకుండా ఒక్కోసారి ఉప్పు ఎక్కువవుతుంది. అప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ఉప్పు నార్మల్ అవుతుంది. అవేంటో తెలుసుకోండి.

ఉల్లిపాయ, టమాటలు.. మీ కూరల్లో ఉప్పు ఎక్కువగా ఉంటే ఉల్లిపాయ, టమాటల్ని కొద్దిగా ఉడికించి మిక్సీ పట్టి ఆ పేస్ట్‌ని కూరలో వేసి ఉడికించండి. అయితే, వీటి పచ్చి వాసన పోయే వరకూ కూరల్ని మరిగించండి. దీని వల్ల కూరలకి ఎక్స్‌ట్రా టేస్ట్ యాడ్ అవుతుంది.

కొబ్బరిపాలు.. కొబ్బరిపాలు కూరల్లో, వంటల్లో కలిపితే రుచి రావడమే కాదు, ఉప్పు కూడా తగ్గుతుంది. కాబట్టి, కొబ్బరి నుంచి పాలు తీసి ఉప్పు ఎక్కువైన వంటలో వేసి సిమ్‌లో ఉడికించండి. అయితే, కొబ్బరిపాలు చిక్కగా ఉండేలా చూసుకోండి. ఒకవేళ నీరు కలిపితే ఎక్కువసేపు ఉడికించండి.









గోధుమ పిండి.. ఉప్పుని తగ్గించేందుకు మరో బెస్ట్ పదార్థం గోధుమపిండి. గోధుమపిండిలో కొద్దిగా నీరు వేసి ఉండల్లా వేసి వంటల్లో వేయండి.. కాసేపటి తర్వాత వాటిని తీసేయండి. దీని వల్ల మీ కూరల్లో ఉప్పు తగ్గిపోతుంది. అయితే, గోధుమపిండి ముద్దలు వేశాక కూరల్ని వేడి చేయొద్దు. కూరల్లో ఉప్పు ఎక్కువైనప్పుడు బాధపడాల్సిన అవసరం లేదు. ఓ బంగాళాదుపంని ఉడికించి పొట్టు తీసి కూరలో వేయండి. ఉన్న ఉప్పుని బంగాళాదుంప పీల్చుకుం టుంది. కాబట్టి వంటలో ఉప్పు నార్మల్ అవుతుంది.

## అరటిపండుతో ఇలా చేస్తే డార్క్ సర్కిల్స్ దూరం..

చాలా మందికి కళ్ళతోనే పెరుగుతుంది. కళ్ళు ఎంత ఆకర్షణీయంగా ముఖం అంత కళగా కనిపిస్తుంది. కానీ, కొంతమందికి కంటి చుట్టూ వలయాలు ఏర్పడి చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది.

సమస్య ఎందుకొస్తుంది.. నిద్రసరిగ్గా పోకపో వడం, పోషకాహార లోపం కారణంగా కంటి చుట్టూ నల్లని వలయాలు ఏర్పడతాయి. వీటిని పోగొట్టేందుకు కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అందులో అరటిపండు తొక్క కూడా బాగా హెల్ప్ చేస్తుంది. వీటిని సరిగ్గా వాడడం వల్ల కంటి చుట్టూ బ్లాక్ సర్కిల్స్ దూరమవుతాయి. అరటిపండు తొక్క..అరటిపండు తొక్కలో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల కంటి చుట్టూ నల్లని వలయాలు దూరమై చర్మాన్ని మెరుగ్గా చేస్తాయి. వీటితో పాటు అరటిపండు తొక్కలో విటమిన్ ఎ, బి, సి, ఇ మరియు జింక్‌లు ఉంటాయి. ఇవి మీ చర్మాన్ని చక్కగా ఉంచుతాయి. అరటిపండు తొక్కలో కొల్లాజెన్ పెంచి రక్తప్రసరణ మెరగ్గా చేసే గుణాలు ఉన్నాయి.





ఏం చేయాలంటే.. నల్లని వలయాలని తొలగించేందుకు ముందుగా అరటి పండు తొక్కను ఫ్రిజ్‌లో ఉంచండి. దాదాపు 15 నుంచి 20 నిమిషాల పాటు ఫ్రిజ్‌లోనే పెట్టాలి. తర్వాత కంటి చుట్టూ అప్లై చేయాలి. తొక్కలని ముక్కలుగా చేసి సుమారు 15 నిమిషాల పాటు కళ్ళ కిందే ఉంచండి. తర్వాత నీటితో ముఖాన్ని కడగాలి. దీనిని వారంలో 2, 3 సార్లా చేస్తే మంచి బెనిఫిట్స్ ఉంటాయి.






నిమ్మరసం, తేనె.. ముందుగా అరటిపండు తొక్కను కొద్దిగా పీల్ చేసి పేస్టులా చేయండి. ఇందులో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం, తేనె కలపాలి. తర్వాత తయారు చేసుకున్న పేస్టుని కళ్ళ కింద అప్లై చేయాలి. 8నుండి 10 నిమిషాలపాటు వదిలేయాలి. తర్వాత నీటితో ముఖాన్ని కడగాలి. దీని వల్ల నల్లని వలయాలు తగ్గుతాయి. ఇక అరటిపండు తొక్కని పేస్టులా చేసి అందులో అలోవెరా జెల్ వేసి బాగా కలపాలి. తర్వాత తయారు చేసిన పేస్టుని ముఖానికి ప్యాక్‌లా వేయాలి. ముఖ్యంగా కళ్ళ కింద వేయాలి. ఆరిన తర్వాత నీటితో కడుక్కోవాలి. దీంతో డార్క్ సర్కిల్స్ క్రమంగా తగ్గుతాయి.

## ఇలాంటి దోసకాయలు చేదుగా ఉంటాయ్..





దోసకాయలు తింటే బాడీ డీహైడ్రేట్ అవుతుంది. అందుకే, వీటిని ఎక్కువగా తీసుకుంటారు. చాలా మంది ఈ పండ్లలో కేలరీలు తక్కువ ఉంటాయి. వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల దాహం తీరుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. కాబట్టి, వీటిని ఎక్కువ మంది తీసుకుంటారు. సలాడ్స్‌లా తీసుకోవడం, స్నాక్‌లా తీసుకోవడాన్ని ఇష్టంగా తీసుకుంటారు.

కొనేటప్పుడు.. దోసకాయలను కొనేటప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడు వాటిని చేదులేకుండా కొనుక్కోవచ్చు. వీటిని చిన్న చిట్కాల ద్వారానే గుర్తించొచ్చు.

పీల్‌ని చూసి.. దోసకాయల్ని కొనేటప్పుడు వాటి పై చర్మాన్ని జాగ్రత్తగా పరిశీలించండి. పై తొక్క ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దానిపై కొద్దిగా పసుపు రంగులో ఉంటాయి.

మెత్తగా ఉండొద్దు.. అదే విధంగా దోసకాయలు మెత్తగా ఉండొద్దు. గింజలు ఎక్కువగా ఉండడం, బోలుగా ఉండే దోసకాయలు చేదుగా ఉంటాయి. అందుకే వాటిని మెత్తగా ఉండేవి కొనొద్దు. గట్టిగా ఉండాలి.

సైజ్. దోసకాయ సైజ్ గురించి కూడా ఆలోచించాలి. చిన్న దోసకాయలు తీసుకోవాలి. ఇవి పెద్దగా, మందంగా ఉండొద్దు. ఇలాంటివి రుచిగా ఉండవు. పైగా చేదుగా ఉంటాయి.

ఇలా వద్దు.. కొన్ని దోసకాయలు వంగిపోయినట్లుగా ఉంటాయి. అదే విధంగా, పైన గీతలు ఉంటే వాటిని తీసుకోకపోవడమే మంచిది. ఇలాంటివి రుచిగా ఉండవు. చేదుగా ఉంటాయి. కాబట్టి, వీటిని హ్యాపీగా కొనుక్కోవచ్చు.







## ఆసనాలతో హైబీపి తగ్గుతుంది..

మనకి చాలా సమస్యలు ఉంటాయి. ఎప్పుడు కూడా ఏదో ఓ సమస్యతో బాధ పడుతుంటారు. వీటన్నింటికి మంచి లైఫ్ స్టైల్ పాటించడం, డాక్టర్ సూచించిన మందులు తీసుకోవడంతో పాటు యోగాతో చెక్ పెట్టొచ్చు. అవును, చాలా సమస్యలకి యోగాతో చెక్ పెట్టొచ్చు. అందులో హైబీపి ఒకటి. ముందుగా యోగా మ్యాట్‌పై ఉండి టేబుల్ పొజిషన్‌లో ఉండండి. నెమ్మదిగా తుంటిని పైకి ఎత్తి పీల్చుకోండి. ఈ సమయంలో మోచేయి, మోకాలు నిటారుగా ఉంచండి. శరీరాన్ని ఆకారాన్ని తిప్పినట్లుగా ఉంచండి. ఇలా ఉండగలిగేంత సేపు ఉండి 15-30 సెకన్ల పాటు ఇలాగే ఉండి.




బాలాసనం.. ఇది చాలా ఈజీ.ముందుగా యోగా మ్యాట్‌పై మోకాళ్ళ మీద కూర్చోండి. మడమల మధ్య గ్యాప్ ఉండాలి. కాళ్ళ మధ్య ఖాళీ ఉండదు. మీ రెండు మోకాళ్ళని వేరుగా ఉంచండి. ఇప్పుడు దీర్ఘంగా గాలి పీల్చి, శరీరాన్ని మీ తొడల మధ్య ఉంచుతూ నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. పశ్చిమోత్తనాసనం.. మందుగా యోగా మ్యాట్‌పై నేరుగా కాళ్ళని చాపి కూర్చోండి. మోకాళ్ళని కలిపి ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులని తలపైకి లేపండి. వీపుని నిటారుగా ఉంచండి. చేతుల కండరాలని కూడా నిటారుగా ఉంచండి. రెండు చేతులని కలిపి నెమ్మదిగా ముందుకు వంగి శ్వాస పీల్చుకోండి. ఈ పొజిషన్‌లోనే చేతులు, పాదాల వరకూ ఉంచండి. మోకాళ్ళని వంచొద్దు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.





# 'సింబా' సీక్వెల్‌కు సన్నాహాలు




పోలీసు కథా చిత్రాలను తెరకెక్కించి బాలీవుడ్‌లో విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్నారు దర్శకుడు రోహిత్ శెట్టి. ఇప్పుడాయన రణ్‌వీర్ సింగ్, అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన 'సింబా', 'సూర్యవంశీ' చిత్రాలకు సీక్వెల్‌ను రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రోహిత్ ఈ సినిమాలకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. "కాప్ యూనివర్స్‌లో భాగంగా రూపొందిన 'సింబా', 'సూర్యవంశీ' చిత్రాలకు సీక్వెల్ కచ్చితంగా వస్తుంది. ఈ చిత్రాలను తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రస్తుతం స్క్రిప్ట్ పనుల్లో ఉన్న 'సింబా' చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తాం" అని ఆయన అన్నారు.



# 'జింఖానా'లో అందరూ హీరోలే

"క్రీడా నేపథ్యంలో సాగే కామెడీ సినిమా 'జింఖానా'. ఒక హీరో చుట్టూ సాగే కథ కాదు. ఇందులో అందరూ హీరోలే" అన్నారు నస్లెన్. 'ప్రేమలు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన నటుడీయన. ఆయన ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన మరో చిత్రం 'జింఖానా'. ఖలీద్ రెహమాన్ దర్శకుడు. ఆయన... జోబిన్ జార్జ్, సమీర్‌కారత్, సుభీశ్ కన్నంచెరితో కలిసి నిర్మించారు. మలయాళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని సుబ్బారెడ్డి ఈ నెల 25న తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకి ముందస్తు వేడుకని నిర్వహించారు. దర్శకులు హరీశ్ శంకర్, అనుదీప్, సుజీత్, సాగర్ కె.చంద్ర, సందీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హరీశ్ శంకర్ మాట్లాడుతూ "దర్శకుడు ఖలీద్ బాక్సర్. ఈ సినిమాని అద్భుతంగా తీశారు. ట్రైలర్ చాలా బాగుంది. నాకు సినిమా కంటెంట్ నచ్చితే చాలు... ఆ సినిమా స్థాయిని చూడకుండా ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లడంలో ముందుంటాను. నస్లెన్ నటన చాలా బాగుంది. ఈ సినిమాని అందరూ థియేటర్‌కి వెళ్లి చూడాలని కోరుకుంటున్నా" అన్నారు.






# పా.రంజిత్ దర్శకత్వంలో జాన్వీ?

మరికొద్ది రోజుల్లో 'పరమ్ సుందరి'గా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది యువకథానాయిక జాన్వీ కపూర్. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా అగ్రతారల సరసన వరుస అవకాశాలతో జోరు మీదున్న ఈ భామ.. తమిళంలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. పా.రంజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ వెబ్‌సిరీస్ గురించి ఇప్పుడు మరో వార్త నెట్టింట్లో సందడి చేస్తోంది. "గత కొన్ని నెలలుగా పా.రంజిత్‌తో ఈ విషయంపైనే చర్చలు చేస్తోంది జాన్వీ. మహిళా ప్రాధాన్య కథతో రూపొందుతున్న ఈ సిరీస్‌లో అణచివేత, సామాజిక సమస్యలే ప్రధాన కథాంశంగా ఉండనున్నాయి. జులైలో చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నార"ని జాన్వీ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె ఖాతాలో 'పెద్ది', 'సన్నీ సంస్కారి కీ తులసీ కుమారి' తదితర చిత్రాలున్నాయి.

# అతనితో ఆరోసారి



కింగ్ ఖాన్‌తో దీపిక ఆరోసారి జత కట్టనుంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కనున్న "కింగ్" చిత్రంలో దీపిక ఓ ప్రత్యేక పాత్ర పోషించనుంది. షారూఖ్ కు ఘన విజయాలిచ్చిన "పఠాన్, జవాన్" చిత్రాల్లో నటించిన పదుకొనె... "ఓం శాంతి" మొదలుకుని ఇప్పటికి అయిదు సినిమాల్లో నటించింది. పెళ్లయి, ఓ బిడ్డకు తల్లయినా కూడా "తగ్గేదేలే" అంటూ దీపిక దూసుకుపోతోంది!!



# 'ఓఎమ్‌జీ 2' దర్శకుడితో మరోసారి

'ఓఎమ్‌జీ 2'తో మంచి విజయాన్ని అందుకున్నారు బాలీవుడ్ విలక్షణ నటుడు పంకజ్ త్రిపాఠి, దర్శకుడు అమిత్ రాయ్. ఇప్పుడీ హిట్ కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు నటుడు పంకజ్. ఇంకా పేరు పెట్టని ఈ సినిమా చిత్రీకరణ బీహార్‌లో మొదలైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంకజ్ మాట్లాడుతూ.. "అక్షయ్‌కుమార్‌తో కలిసి నటించిన 'ఓఎమ్‌జీ 2' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. దర్శకుడు అమిత్ రాయ్ తెరకెక్కించిన ఈ సినిమా ఎంతో మంది ప్రేక్షకులకు చేరువయ్యింది. సహజమైన కథలను తెరపైకి తీసుకొచ్చే అమిత్‌తో నా రాబోయే సినిమా కోసం మరోసారి

చేతులు కలిపినందుకు సంతోషంగా ఉంది. సామాజిక అంశాలు,

భావోద్వేగాల కలయికలో దీన్ని రూపొందిస్తున్నాం. ప్రస్తుతం బీహార్‌లో జరుగుతున్న చిత్రీకరణలో భాగంగా 35రోజుల పాటు అక్కడే ఈ సినిమాకు కీలకమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నాం. త్వరలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడిస్తామ"ని అన్నారు.

# ఇది క్షమించరాని క్రూరమైన చర్య

## పహల్గాం ఉగ్ర దాడిపై సినీతారల సంతాపం



జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులపై ఇటీవల జరిగిన ఉగ్ర దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. ఎంతో మంది ప్రాణాలను బలితీసుకున్న ఈ దుర్ఘటనను ఖండిస్తూ.. ఈ దాడి క్షమించ రానిదంటూ పలువురు సినీతారలు సామాజిక మాధ్యమాల వేదికగా మృతులకు సంతాపం తెలిపారు. కష్టమైన ఈ సమయంలో దేశమంతా మీకు తోడుగా ఉంటుందంటూ బాధిత కుటుంబాలకి ధైర్యం చెప్పారు.

చిరంజీవి: "జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకులను బలిగొన్న దారుణమైన ఈ దాడి భయంకరమైనది. ఇది క్షమించరాని క్రూరమైన చర్య. మరణించిన వారి కుటుంబాలకు నా సానుభూతిని తెలియజేస్తున్నా. వారి నష్టం తీర్చలేనిది"

బాలకృష్ణ: "ఉగ్రదాడి హేయం... అణచడమే మన ధ్యేయం. కశ్మీరం మనదే సదా... పోరాడుదాం పద... అసువులు బాసిన అమాయక పౌరులందరికీ అశ్రునివాళి"

మహేశ్‌బాబు: "ఇది చీకటి రోజు. పహల్గాంలో జరిగిన దాడి గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ఇలాంటి క్రూరత్వానికి వ్యతిరేకంగా కలిసి నిలబడే శక్తి మనకు లభిస్తుందని ఆశిస్తున్నా. క్లిష్టమైన ఈ సమయంలో నా ఆలోచనలు, ప్రార్థనలు బాధితుల కుటుంబాలతో ఉన్నాయి"

రామ్‌చరణ్: "ఉగ్రదాడి నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇటువంటి సంఘటనలకి మన సమాజంలో స్థానం లేదు. వీటిని తీవ్రంగా ఖండించాలి. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా"

ఎన్టీఆర్: "బాధితులను చూస్తుంటే నా హృదయం బరువెక్కుతోంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. శాంతి కోసం ప్రార్థిస్తున్నా"

అల్లుఅర్జున్: "పహల్గాం ఎంతో అందమైన ప్రదేశం. అక్కడ జరిగిన ఈ దాడి గురించి తెలిసి నా గుండె పగిలిపోయింది. బాధిత కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నా"

నాని: "20 రోజులపాటు 200 మంది సినిమా బృందంతో కలిసి మూడు నెలల కిందట మేం అక్కడే ఉన్నాం. పహల్గాం ఒక కలల ప్రదేశం. అక్కడి ప్రజలు, వాళ్ల ప్రేమాభిమానాలు ఎంతో గొప్పవి. హృదయం ముక్కలైంది, మాటలు రావడం లేదు. ఇదంతా ఎందుకు?"

నాగార్జున: "భయంకరమైన ఉగ్రదాడి నన్ను తీవ్రంగా బాధించింది. తమ ఆప్తుల్ని కోల్పోయిన కుటుంబాలకి సంతాపం. బాధిత కుటుంబాలకి బలం, స్వస్థత, శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. ప్రధానమంత్రి సత్వర స్పందనకి కృతజ్ఞతలు"

"రెండేళ్ల కిందట పహల్గాంలో కశ్మీరీ స్నేహితుల మధ్య, స్వచ్ఛమైన వారి నవ్వుల మధ్య పుట్టినరోజు వేడుకని చేసుకున్నా.

విజయ్ దేవరకొండ: ఆ ప్రదేశంలో నిన్న జరిగిన దాడి గురించి విన్నాక నా హృదయం పగిలిపోయింది. ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం సిగ్గుచేటు. ఇలాంటి పిరికివాళ్లని త్వరలోనే అంతమొందిస్తారని ఆశిస్తున్నా. బాధిత కుటుంబాలకు మేం అండగా నిలుస్తాం"

సోనూసూద్: "అమాయక పర్యాటకులపై జరిగిన ఈ ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. నాగరిక ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటు ఉండకూడదు. ఈ దుర్మార్గపు చర్య ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు"

షారుక్ ఖాన్: "నాకు బాధగా.. చాలా కోపంగా ఉంది. ఈ అమానవీయ ఘటనకు వ్యతిరేకంగా న్యాయం కోసం మనమందరం ఐక్యంగా నిలబడాలి"

అక్షయ్ కుమార్: "ఈ దాడి భయంకరమైనది. అమాయకులను చంపడం దారుణం. మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా" –

సంజయ్‌దత్: "ఈ ఉగ్రచర్యపై అందరూ మౌనం వీడండి. వారిపై ప్రతీకారం తీర్చుకోవాలి. ఉగ్రవాదులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలి"

సన్నీదేవోల్: "ఈ సమయంలో ప్రపంచం ఉగ్రవాదాన్ని అంతం చేయడం గురించి మాత్రమే ఆలోచించాలి. ఎందుకంటే అమాయక ప్రజలు మాత్రమే ఈ దాడులకు బాధితులుగా మారుతున్నారు"

అలియా: "ఎంతోమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా. ఈ ఉగ్రవాద దాడిలో ప్రాణాలతో బయటపడిన వారు కుంగిపోకుండా ధైర్యంగా ఉండాలి" –

"ఈ అమానవీయ ఉగ్రవాద చర్యలో తమ వాళ్లను కోల్పోయిన కుటుంబ సభ్యుల బాధను ఊహించలేము.

వారి నష్టాన్ని మనం పూరించలేము" అంటూ మోహన్‌లాల్, మమ్ముట్టి, అనిల్‌కపూర్, రష్మిక , మాధురీ దీక్షిత్ తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా మృతులకు సంతాపం తెలిపారు. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ఓ ప్రకటనలో మృతులకు సంతాపాన్ని ప్రకటించింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,